
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 77 హైదరాబాద్ మంగళవారం 07 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04




# హస్తంలో షర్మిల దుమారం!



- ఓ వైపు కాంగ్రెస్‌కు మద్దతు..
- మరోవైపు టీపీసీసీ చీఫ్ రేవంత్‌కు దొంగగా కితాబు
- చర్చనీయాశమవుతోన్న షర్మిల వ్యవహారం
- షర్మిలపై సీనియర్లతో పెల్లుబికుతోన్న అసంతృప్తి

హైదరాబాద్, తెలంగాణ వీణ :ఊహించినట్టే జరిగింది. కాంగ్రెస్ పార్టీలో వైఎస్ షర్మిల దుమారం లేచింది. నిన్నటి వరకు పాలేరు నుండి పోటీకి సిద్ధమై.. రెండ్రోజుల క్రితమే హస్తానికి మద్దతు తెలిపిన షర్మిల.. సోమవారం ఏకంగా కాంగ్రెస్ అధ్యక్షుడినే టార్గెట్ చేసుకుంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని లేపింది. ఆది నుండి వైఎస్సార్టీపీని కాంగ్రెస్‌లో విలీనాన్ని అడ్డుకున్న టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై వైఎస్ షర్మిల తన మనస్సులో మాటను బయటపెట్టినట్లు తెలుస్తోంది. రేవంత్ రెడ్డిని ఏకంగా ఓటుకు నోటు కేసులో ఓ దొంగగా అభివర్ణించిన ఆమె అది తను చెప్పలేదని.. సుప్రీంకోర్టే చెప్పిందని వివరణ ఇచ్చే ప్రయత్నించడం చర్చనీయాంశంగా మారింది. రేవంత్ రెడ్డిని రేటెంత రెడ్డి అని పిలుచుకుంటున్న వేరే వారు ఆయన సీట్లు అమ్ముకుంటున్నారని చెప్పుకుంటున్నా రంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు టీ కాంగ్రెస్ లో ప్రకంపనలు సృష్టించాయి. సోమవారం మీడియా మీట్ లో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె పై విధంగా స్పందించారు. మరోవైపు షర్మిల చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎన్నికల వేళ ఏకంగా పార్టీ అధ్యక్షుడిపైనే ఆమె చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్, బీజేపీలు ప్రచార అస్త్రాలుగా మలుచుకుంటాయని మండిపడుతున్నారు. పార్టీ మద్దతు, ప్రచారం లేకున్నా పర్వాలేదు కానీ కాంగ్రెస్‌ను, పార్టీ అభ్యర్థులను ఇరకాటంలో, ఇబ్బందుల్లో పడేసే పనులు చేయకుంటే చాలంటూ హస్త నేతలు సూచిస్తున్నారు. –5 జాప్రస్థానం పేరిట తెలంగాణలో 3,800 కి..మీ పాదయాత్ర చేసిన షర్మిల మొదట్నుంచీ పాలేరును తన సొంతూరిగా చెప్పుకుంటూ వచ్చారు. అక్కడ్నుంచి పోటీ చేసి గెలిచి చూపిస్తానంటూ సీఎం కేసీఆర్ కు సవాలు చేశారు. ఆ తర్వాత తెలంగాణలో మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు షర్మిల విశ్వప్రయత్నాలు చేశారు. షర్మిల ప్రయత్నాలను ఆది నుండే అడ్డుకుంటోన్న టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తను పార్టీ అధ్యక్షుడిగా ఉన్నంత కాలం తెలంగాణలో ఆంధ్ర నాయకత్వాన్ని ఒప్పుకోబోనని స్పష్టం చేశారు. ఏపీ పీసీసీగా ఉంటే సహచర నేతగా, పార్టీ పరంగా స్వాగతిస్తానని అప్పట్లో స్పష్టం చేశారు. దీంతో రేవంత్ ను కాదని తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ నేతలతో ఏకంగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ , ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ స్థాయిలో పైరవీలు చేసిన షర్మిల ఒకానొక దశలో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తాననే సంకేతాలు కూడా ఇచ్చేశారు. అదే సమయంలో వచ్చే ఎన్నికల్లో ఆమెను పాలేరు నుండి పోటికీ కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. దీంతో రంగంలో దిగిన రేవంత్ రెడ్డి అధిష్టానంతో ఈ విషయంపై చర్చించినట్లు సమాచారం. దీంతో షర్మిల పార్టీ పొత్తుతో తెలంగాణలో పార్టీకి నష్టమే తప్ప.. లాభం లేదని భావించిన కాంగ్రెస్ వైఎస్సార్టీపీ విలీనానికి ఒప్పుకోలేదు. అదే సమయంలో పొత్తు, సీట్ల కేటాయింపుపై కాంగ్రెస్‌కు పలుసార్లు డెడ్ లైన్ ఇచ్చిన షర్మిల.. ఏకంగా 119 స్థానాల నుండి తన మిగతా 2లో..



## బీసీ కులగణన ఎందుకు చేపట్టడం లేదు?

- బీసీ కులగణన అంటేనే బిజెపి అంటరానిదిగా భావిస్తోంది
- కాంగ్రెస్ పార్టీ బీసీ కులగణనను అడ్డుకుంది
- బిజెపి బీసీ సీఎం నినాదం శుష్క నినాదం, శూన్య నినాదం
- అధికారంలోకి రాని పార్టీ బీసీని ముఖ్యమంత్రిగా ఎలా చేస్తుంది ?
- కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ తో ఆ పార్టీ చేసిన పాపాలు తొలగిపోవు
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎందుకు స్పందించడం లేదు ?
- కులవృత్తులకు చేయూత ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుంది
- బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న ప్రశ్నించకుండా కాంగ్రెస్ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారింది
- మాది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదు... బీసీల ప్రభుత్వం
- ఎన్నికలొచ్చినప్పుడే బీసీలపై కాంగ్రెస్, బీజేపీలకు ప్రేమ ...
- నిజామాబాద్ విలేకరుల సమావేశంలో కల్వకుంట్ల కవిత

నిజామాబాద్, తెలంగాణ వీణ: బీసీ కులగణన ఎందుకు చేపట్టడంలేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కుల వృత్తులకు చేయూతనివ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుందని ధ్వజమెత్తారు. బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ ఎందుకు చేయడం లేదని, ఓబీసీ రిజర్వేషన్లను ఎందుకు సక్రమంగా అమలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దేశంలో బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం రోజున నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, ఏ జీవన్ రెడ్డి లతో కలిసి మిగతా 2లో..

## పందులే గుంపులుగా వస్తాయ్

కేటీఆర్



తెలంగాణ వీణ, తెలంగాణ పాలిటిక్స్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఓడించేందుకు ఎక్కడెక్కడి నుంచో వస్తున్నారని, కానీ కేసీఆర్ సింహం అని, సింగిల్‌గానే వస్తారని మంత్రి కేటీఆర్ అన్నారు. పందులు గుంపులుగా వస్తాయన్నారు. సోమవారం ఆయన వేములవాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న పోరాటం వ్యక్తుల మధ్య కాదని, బీఆర్ఎస్–కాంగ్రెస్ మధ్య అనీ అన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇక్కడకు వచ్చి మన నెత్తిన పాలు పోశారన్నారు. ఎందుకంటే అక్కడ ఐదు గంటల విద్యుత్ అని చెప్పాడని, కానీ మనం ఇక్కడ 24 గంటలు ఇస్తున్నామని చెప్పారు. ఐదు గంటల విద్యుత్ అని ఆయన చెప్పినందుకు ఇక్కడి కాంగ్రెస్ నేతలు వారిని మళ్లీ ప్రచారానికి పిలవడం లేదన్నారు. ఈ ఎన్నికలు ఢిల్లీ దొరలకు, తెలంగాణ ప్రజలకు మిగతా 2లో..



## 12 మందితో ప్రజాశాంతి పార్టీ తొలి జాబితా

- కాంగ్రెస్ కు ఓటు వేస్తే.. కేసీఆర్ కు వేసినట్లే
- మద్దతు ఇవ్వమని రాహుల్ ఫోనే చేసినా నిరాకరించాను
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే.ఏ. పాల్

2లో..

## బీజేపీకి 40 మంది క్యాంపెయినర్లు

- ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ సహా పలువురు కేంద్రమంత్రులు
- పార్టీ సీనియర్ నేత విజయశాంతికి జాబితాలో దక్కని చోటు



హైదరాబాద్, తెలంగాణ వీణ : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ 40 మందితో స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. బీజేపీ మిగతా 2లో..

## పాలుమూరు పచ్చబడింది

### పాలమూరును సర్వనాశనం చేసిందే కాంగ్రెస్

- బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతే అభివృద్ధి
- కృష్ణా, తుంగభద్ర నదులు పారే జిల్లాలో గంజి కేంద్రాలు పెట్టించే గతి పట్టించింది
- గద్వాలను గబ్బుపట్టించిన నాయాళ్లు ఎవరు?
- ఓటర్లు పరిణితితో ఆలోచించి ఓటేయ్యాలి
- తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి అంతా కళ్లముందే ఉంది
- తాను చెప్పేది అబద్ధమైతే మమ్మల్ని ఓడించండి
- దేవరకద్ర, గద్వాల్, మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

మహాబూబ్ నగర్, తెలంగాణ వీణ, పాలమూరును సర్వనాశం చేసిన పార్టీయే కాంగ్రెస్ అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ మండిపడ్డారు. కృష్ణా, తుంగభద్ర నదులు పారే జిల్లాలో గంజి కేంద్రాలు పెట్టించే గతి పట్టించిన కాంగ్రెస్ పై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గద్వాలను గబ్బుపట్టింటిన నాయళ్లు అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రాంతాన్ని ఏడారిగా మార్చిన కాంగ్రెస్ కు ఓటేస్తే....మళ్లీ రాష్ట్రం అధోగతి పాలు అవుతుందని హెచ్చరించారు. అందువల్ల ఓటర్లు పరిణితితో ఆలోచించి ఓటువేయాలని విజ్ఞప్తి చేశారు. ఎడారిగా ఉన్న పాలుమూరు జిల్లాను పచ్చగా చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. అన్ని విధాలుగా జిల్లాను అభివృద్ధిలో పరుగులు తీయించామన్నారు. మా మిగతా 2లో..



# హస్తంలో షర్మిల దుమారం!

మొదటిపేజీ తరువాయి..

పార్టీ అభ్యర్థులను బరిలో దించుతున్నట్లు ప్రకటించారు. ఆ మేరకు దరఖాస్తులు సైతం స్వీకరించారు. దీంతో షర్మిల వ్యవహారంపై వ్యూహాత్మకంగా వ్యవహరించిన రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఆమె కోరిన పాలేరు టిక్కెట్టును వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖరారు చేశారు. దీంతో పొంగులేటీపై పోటీ చేయడం ఇష్టం లేని షర్మిల పోటీ నుండి తప్పుకోవడంతో పాటు కాంగ్రెస్ కే తన పార్టీ మద్దతు ప్రకటించారు. మరోవైపు.. తన పార్టీ విలీనం, పాలేరు నుండి బరిలో ఉండకుండా రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారని భావిస్తోన్న షర్మిల ఆయనపై ఆగ్రహంతో ఉన్నట్టూ ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా రానున్న రోజుల్లో షర్మిల, రేవంత్ రెడ్డిల మధ్య అంతర్గత విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయి...? ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయోననే చర్చ జరుగుతోంది.

# పందులే గుంపులుగా వస్తాయ్

మొదటిపేజీ తరువాయి..

మధ్య జరుగుతున్నాయన్నారు. ఎవరు గెలుస్తారో డిసెంబర్ 3వ తేదీన చూద్దామన్నారు. ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాల నుంచి వచ్చిన వాళ్లతో ఏమీ కాదన్నారు. తెలంగాణ భవిష్యత్తు ఇంకా ఢిల్లీలోనే నిర్ణయం కావాలా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అంటే తెలంగాణ భరోసా అన్నారు. సెంటిమెంట్లకు, అపాయింటుమెంట్లకు లొంగవద్దన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలిదేవత అన్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ గెలిస్తే మళ్లీ వేములవాడకు వస్తానని, లేదంటే ఇక్కడకు రానని కేటీఆర్ అన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనర్సింహారావును గెలిపిస్తే నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానన్నారు.

## 12 మందితో ప్రజాశాంతి పార్టీ తొలి జాబితా

హైదరాబాద్, తెలంగాణ వీణ : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల బరిలోకి ప్రజాశాంతి పార్టీ బరిలోకి దిగుతోంది. ఈ మేరకు సోమవారం నాడు 12 మంది అభ్యర్థులతో మొదటి జాబితాను ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే.ఏ. పాల్ విడుదల చేశారు. వారిలో మొయ్య రాంబాబు (చెన్నూరు నియోజకవర్గం), కర్రోల్ల మోహన్ జుక్కల్ (ఎస్సీ), బంగారు కనకరాజు (రామగుండం), అజ్మీరా రమేష్ బాబు (వేములవాడ), సిరిపురం బాబు (నర్సాపూర్), బేగరి దరశథ (జహీరాబాద్), పాండు (గజ్వేల్), కందూరు అనిల్ కుమార్ (ఉప్పల్), సిరివేరు నరేష్ (యాకత్ పురా), కట్టా జంగయ్య (కల్వకుర్తి), కదిర కిరణ్ కుమార్( నకిరెకల్), కొప్పుల శ్రీనివాస్ రావు (మధిర) ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా కే.ఏ. పాల్ మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 344 మంది టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ టికెట్లను ఇస్తున్నామని అన్నారు. మంగళవారం నాడు రెండో జాబితా విడుదల చేస్తామని అన్నారు. కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని రాహుల్ గాంధీ తనకు ఫోన్ చేసి అడిగారని, అయితే తాను నిరాకరించినట్లు కే.ఏ.పాల్ చెప్పారు. అలాగే రేవంత్ రెడ్డికి మద్దతు ఇవ్వల్సిందిగా కోరారని, సినీ నిర్మాత బండ్ల గణేష్ సైతం తనకు కాల్ చేశారని అన్నారు. కే.ఏ. పాల్ ను కొనేవాడు ఇంత వరకు ఈ భూమ్మీద పుట్టలేదన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే కేసీఆర్ కు ఓటు వేసినట్లేనని అన్నారు. కేసీఆర్ తమపై అక్రమ కేసులు పెట్టించి వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. తమ పార్టీ కనీసం 30 సీట్లలో గెలిస్తే తాను సిఎం అవుతానని తెలిపారు. తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నామని అన్నారు. తమ ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణను అమెరికా మాదిరిగా అభివృద్ధి చేస్తామన్నారు.

## బీజేపీకి 40 మంది క్యాంపెయినర్లు

మొదటిపేజీ తరువాయి..

తరపున ప్రచారం చేసే 40 మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు పలువురు కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల బీజేపీ ముఖ్యమంత్రులు, తెలంగాణ నాయకులు ఉన్నారు. ఈ జాబితాలో పార్టీ సీనియర్ నేత విజయశాంతికి చోటు దక్కలేదు. గత కొంతకాలంగా పార్టీ తీరుపట్ల అసంతృప్తితో ఉన్న విజయశాంతి పార్టీని వీడుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో స్టార్ క్యాంపెయినర్స్ జాబితాలో ఆమెకు చోటు కల్పించాలేదని తెలుస్తోంది. వీరే స్టార్ క్యాంపెయినర్లు .. ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా. రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, పియూష్ గోయాల్, స్మృతి ఇరానీ, పురుసోత్తమ్ రూపాల, కిషన్ రెడ్డి, యూపీ సిఎం యోగి ఆదిత్యనాథ్, కర్నాటక మాజీ సిఎం యడ్యూరప్ప, ఎంపీలు డాక్టర్ కె. లక్ష్మణ్, ప్రకాష్ జావదేకర్ , బండి సంజయ్ కుమార్, ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు, పార్టీ సీనియర్ నేతలు పురుషోత్తమ్ రూపాల, అర్జున్ ముండా, భూపేంద్ర యాదవ్, ఎల్. మురుగన్, తరుణ్ చుగ్, సునీల్ బన్సాల్, అరవింద్ మీనన్, డి.కె.అరుణ, పి. మురళీధర్ రావు, దుగ్గబాటు పురందేశ్వరి, రవి కిషన్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, గరికపాటి మోహన్ రావు, ఈటల రాజేందర్, టి. రాజాసింగ్, కొండా విశ్వేశ్వ ర రెడ్డి, బూర్ నర్సయ్య గౌడ్, జి. ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, బంగారు శృతి, కాసం వెంకటేశ్వర్లు యాదవ్, టి. కృష్ణ ప్రసాద్ లను నియమించారు.

## చంద్రబాబు ప్రజల్నే కాదు, కోర్టులను కూడా మోసం చేశారు

**మంత్రి ఆదిమూలపు సురేష్ బడుగు బలహీనవర్గాలు ఆర్థిక పురోగతి**
**వెలిగొండ ప్రాజెక్టుతో పశ్చిమ ప్రకాశం సస్యశ్యామలం**
**ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి**

లంగాణ వీణ,ఏపీ బ్యూరో, నవంబర్ 6: ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికా బస్సుయాత్ర విజయవంతం అయ్యింది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు యాత్ర ప్రారంభం కాగా.. మూడు గంటలకు వైఎస్సార్‌సీపీ నేతల మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి పార్టీ నేతల ఎంపీ విజయసాయి రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జంకె వెంకట్ రెడ్డి, మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, మాజీ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇక సాయంత్రం 5 గంటలకు మార్కాపురం పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఏమన్నారంటే.. ఇది జవాబుదారీ ప్రభుత్వం – కుందూరు నాగార్జున రెడ్డి ఈ నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి ఒక్కరి ఇంటికే సంక్షేమ పథకాలు అందించారు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఇందులో పార్టీ లేదు, కులం, మతం, వర్గం చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు ఇచ్చిన నాయకుడు సీఎం జగన్ అని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి తెలిపారు. ఆ నాడు దివంగత నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పశ్చిమ ప్రకాశంలో నీటి సమస్యను తీర్చేందుకు వెలిగొండ ప్రాజెక్టును తీసుకొచ్చారని ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఇక ఆ మహానేత తనయుడిగా సీఎం జగన్ పశ్చిమ ప్రకాశంలో ఓ మెడికల్ కళాశాలను మంజూరు చేసి వెంటనే దానికి నిధులు కూడా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఇక మార్కాపురంలో రూ. 1700 వందల కోట్లతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పొదిలి పెద్దచెరువు ప్రాజెక్టుకు రూ.22 కోట్లను సీఎం జగన్ మంజూరు చేశారు. దీంతో మార్కాపురంలో నీటి సమస్య పూర్తిగా నివారించగలిగామని ఎమ్మెల్యే నాగార్జున తెలిపారు. సీఎం జగన్ పాలన జవాబుదారీ పాలన అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## హోం మంత్రి మహమూద్ అలీ వాహనం తనిఖీ

తెలంగాణ వీణ , హైదరాబాద్ : హోం మంత్రి మహమూద్ అలీ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లాలో ప్రచారానికి వెళ్తున్న హోం మంత్రి మహమూద్ అలీ, ఎంపీ బీబీ పాటిల్ వాహనాలను ఆదివారం మనోహరాబాద్ మండలం కాళ్లకల్ శివారులోని చెక్ పోస్ట్ వద్ద పోలీసులు చెక్ చేసి చేశారు. కష్టాలు తీరాలంటే గెలిపించండి

# బీసీ కులగణన ఎందుకు చేపట్టడం లేదు?


దటిపేజీ తరువాయి..


కల్వకుంట్ల కవిత విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు ఉన్నాయి కాబట్టే బీసీలపై ఇతర పార్టీలకు ప్రేమ వచ్చిందని, ఎన్నికలు లేనప్పుడు బీసీలపై ప్రేమ చూపించింది ఎవరనేది తెలంగాణ ప్రజలు ఆలోచిస్తారని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ కి ఎన్నికలు ముఖ్యం కాదని, భావితరాల భవిష్యత్తే సీఎం కెసిఆర్ కి ముఖ్యమని తేల్చి చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ బీసీలకు చేసినంత మంచి పనులు ఏ పార్టీ చేయలేదని అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా ఉన్న ఒక బీసీ వ్యక్తిని ఎందుకు తొలగించారన్నది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చే ముందు సమాధానం చెప్పాలని అన్నారు. "బీసీ అధ్యక్షుడిని తొలగించి కొత్తగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని అంటున్నారు. ఉన్న పదవిని ఊడగొట్టి ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రాదని తెలిసి మరీ లేని పదవిని ఇస్తామని చెప్పడమంటే బీసీలను రాజకీయంగా మభ్యపెట్టడమే. గత ఎన్నికల్లో బిజెపి 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. ఈసారి అన్నిచోట్ల డిపాజిట్లు కోల్పోయే పరిస్థితి ఉంది. బీసీ ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి చేస్తారు? బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదం, శుష్క నినాదం, శూన్య నినాదం. అది పనికొచ్చే నినాదం కాదు. " అని స్పష్టం చేశారు. జనగణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయని పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇటువంటి పార్టీ వచ్చి బీసీ డిక్లరేషన్ చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు తొలగిపోవని, తెలంగాణ బీసీలు చైతన్యం కలిగిన వారు కాబట్టి కచ్చితంగా సీఎం కేసీఆర్ కే అండగా నిలబడతారని తేల్చి చెప్పారు. ఎన్నికలు వచ్చినందునే ఇతర పార్టీలకు బీసీలపై ప్రేమ ఉప్పొంగుతోందని అన్నారు. 2010కి ముందు దాదాపు రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి బీసీ కులగణన చేపట్టారని, కానీ ఇప్పటి వరకు నివేదికను బహిర్గతం చేసే దమ్మూ ధైర్యం లేని పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. 2010లో రాజ్యసభలో మహిళా బిల్లును ఆమోదించిన సమయంలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించలేమని కూడా కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కులగణన అంటేనే ఒక అంటరాని అంశంగా బీజేపీ భావిస్తోందని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి రాష్ట్ర ప్రజల స్థితిగతులు తెలుసుకొని అన్ని వర్గాలకు అవసరమైన పనులను చేస్తున్నారని చెప్పారు. బీసీ కులగణన ఎందుకు చేపట్టలేకపోతున్నదో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. జాతీయ బీసీ కమిషన్ ను నిర్వీర్యం చేయడం సరికాదని సూచించారు. 2004లోనే బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యతో ను తీసుకొని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ వినతి పత్రం అందించారని, 20 ఏళ్లు గడిచినా కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, విశ్వవిద్యాలయాల్లో ఓబీసీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయకపోవడంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కులవృత్తుల కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం కులవృత్తులకు చేయూత ఇవ్వకుండా వారి బీసీల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారని అడిగారు. బీసీల పట్ల కేంద్రం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ దేశంలో పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మిగిలిపోయిందని నిప్పులు చెరిగారు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల పోస్టుల్లో ఎంత మంది బీసీలు ఉన్నారని రాహుల్ గాంధీ చాలా అమాయకంగా మాట్లాడుతున్నారని, గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ న్యాయమూర్తులు ప్రాతినిధ్యం పెంచడానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని నిలదీశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని స్పష్టం చేశారు. తమది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని, బీసీల ప్రభుత్వమని తెలిపారు. బీసీల అభ్యున్నత కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ దేశానికి మార్గనిర్దేశం చేస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ తరపున షబ్బీర్ అలీ పోటీ చేయడంపై స్పందిస్తూ... కామారెడ్డిలో చెల్లని రూపాయి నిజామాబాద్ ఎలా చెల్లుతుందన్నది ప్రజలు ఆలోచించాలని కోరారు. కామారెడ్డి నుంచి పారిపోయి వచ్చిన వ్యక్తిని నిజామాబాద్ లో ఆదరిద్దామా అన్నదానిపై ప్రజలు ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. షబ్బీర్ అలీ గతంలో గంప గోవర్ధన్ చేతిలో నాలుగు సార్లు ఓడిపోయారని, ఇప్పుడు గణేష్ గుప్త చేతిలో మరోసారి ఓడిపోతారని అన్నారు. అంతకుమించి షబ్బీర్ అలీతో అయ్యేది ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరన్నది చింతించాల్సిన అవసరం తమకు లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాల మధ్య ఎలా చిచ్చు పెడుతున్నదో అన్నదానిపై ప్రజల్లోకి తీసుకెళ్తామని వివరించారు. టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టిన విధానాన్ని ప్రజలకు వివరించి మెప్పిస్తామని, నిజామాబాద్ అర్బన్ లో మరొకసారి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేష్ గుప్త భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

### సైబర్ ముప్పు నుంచి మహిళలకు రక్షణ కల్పించాలి

తగిన చర్యల రూపకల్పన కోసం పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలి రష్మిక మందన్న డీప్ ఫేక్ వీడియో పై ఆందోళన వ్యక్తం చేసిన కల్వకుంట్ల కవిత సైబర్ ముప్పు నుంచి మహిళలను కాపాడాల్సిన తక్షణ అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సినీ హీరోయిన్ రష్మిక మందన్న పై దుండగులు డీప్ ఫేక్ వీడియోను సృష్టించడం పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ ముప్పు నుంచి మహిళలను రక్షించాల్సిన తక్షణ అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. రక్షణా చర్యలను సమగ్రంగా రూపొందించడం కోసం ప్రత్యేకంగా పార్లమెంటరీ స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఎక్స్ (ట్విట్టర్) ద్వారా కవిత విజ్ఞప్తి చేశారు.

# పాలుమూరు పచ్చబడింది





మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం చేసిన అభివృద్ధి అంతా ప్రజల కళ్లముందే ఉందన్నారు. తాను చెప్పిది అబద్ధమైతే మమ్మల్ని ఓడించాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం దేవరకద్ర, గద్వాల్, మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల కేంద్రాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అభివృద్ధి, అభ్యర్థి చరిత్ర, విచక్షణతో ఓటేస్తేనే ప్రజాస్వామ్యం గెలుస్తుందన్నారు. ఓటును సరిగ్గా వాడితే మంచి భవిష్యత్ ఉంటుందన్నాకు. అభ్యర్థి వెనుక ఉన్న పార్టీల గురించి కూడా ఆలోచన చేసి ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. గత పాలకులు పాలమూరు జిల్లాను గబ్బు పట్టించారని విమర్శించారు. పాలమూరును వలసల ప్రాంతంగా చేశారన్నారు. పాలమూరు గడ్డు పరిస్థితులకు కాంగ్రెస్ కారణం కాదా? అని ప్రశ్నించారు. గులాబీ పాలనలో పచ్చబడ్డ తెలంగాణలో కరగనాకడానికి వాళ్లకి మళ్లీ పెత్తనం కావాలెనని యత్నిస్తున్నారన్నారు. మరోసారి ప్రజలకు గుండు కొట్టాలని కుట్రలు చేస్తున్నారు. దానికోసమే కాంగ్రెస్ వాళ్ల ఆరాట మన్నారకు. తెలంగాణ బతుకులు బాగుపడటానికో, రాష్ట్రం కోసమో కాదని విమనర్శించారు. ఇందులో ఏమాత్రం పొరపాటు జరిగినా వైకుంఠపాలీలో పెద్దపాము మింగినట్లు మళ్లీ మొదటికొస్తమని కేసీఆర్ హెచ్చరించారు.

### ఘోరమైన గతి పట్టించారు

పాలమూరు ఒకప్పుడు పాలుగారిన జిల్లా అని సీఎం కేసీఆర్ అన్నారు. అలాంటి జిల్లాను సమైక్య రాష్ట్రంలో ఘోరమైన గతి పట్టించారని ఆరోపించారు. నాటి సీఎంలు దత్తత పేరుతో పునాది రాళ్లు వేశారు తప్ప, కొన్ని నీళ్లు తెచ్చివ్వలేదన్నారు. పంటలు ఎండిపోయి బతకపోక బొంబాయి వలసలు వెళ్లేవారన్నారు. అలాంటి పాలమూరు జిల్లాను బీఆర్ఎస్ అభివృద్ధి చేసిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే వలసలు ఆగాయన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా 50 ఏండ్ల పాటు తీవ్ర కరవు అనుభవించడానికి కారణం కాంగ్రెస్ అసమర్ధ పాలనేనని మండిపడ్డారు.

### ఆంధ్రలో కలిపి ప్రాజెక్టులు రద్దు

ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపి ప్రాజెక్టులను రద్దు చేశారని కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. బచవాత్ ట్రిబ్యునల్ 1974లో నీళ్ల పంపకం చేస్తే ఏ మంత్రి, ఎమ్మెల్యే కూడా పాలమూరు కోసం నీళ్లు అడగలేదన్నారు. 2004లో తెలంగాణలో టీఆర్ఎస్ తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని అధికారంలోకి రాగానే నాన్చివేత ధోరణి పెట్టిందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎట్లా చెబితే అట్లా కాంగ్రెస్ పార్టీ టీఆర్ఎస్ ను ముంచే కార్యక్రమం చేసిందన్నారు. మన ఎమ్మెల్యేలను కొనే కార్యక్రమం చేశారని ఆరోపించారు. ఉద్యమాన్ని పెడదారి పట్టించే ప్రయత్నం చేశారని విమర్శించారు.

### 14 ఏళ్ల పోరాటం

కేసీఆర్ సచ్చుడో..తెలంగాణ వచ్చుడోనని మొండి పట్టుదలతో 14 సంవత్సరాల పోరాటం తర్వాత చివరికి నేను ఆమరణ నిరాహారదీక్ష పడితే తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రకటన చేసిందని కేసీఆర్ అన్నారు. ఆనాడు కరువుతో ఏడుస్తూ పిడికెడు మందితో పులిబిడ్డల్లాగా కొట్లాడితే 2004 ఎన్నికల్లో తెలంగాణ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ తో పొత్తుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా తెలంగాణ ఇవ్వలేదు. లంగాణ రాష్ట్రాన్ని ఇవ్వక పోగా టీఆర్ఎస్ పార్టీనే చేల్చేసే ప్రయత్నం చేసింద్రు. ఎమ్మెల్యేలను కొనుక్కపోయే ప్రయత్నం చేసి, ఉద్యమాన్ని ఆగం చేసే ప్రయత్నం కాంగ్రెస్ చేసిందని విమర్శించారు. తెలంగాణ ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ వెనక్కి వెళ్లడం వల్ల.. మరో ఏడాదిపాటు వందలాది మంది పిల్లలు చనిపోయారు.

### కళ్ల ముందే అభివృద్ధి

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి మీ కళ్ల ముందే ఉందని కేసీఆర్ తెలిపారు. కరివెన రిజర్వాయర్ పనులు పూర్తి కావొచ్చాయని, అది అందుబాటులోకి వస్తే దేవరకద్ర నియోజకవర్గంలో మొత్తం 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసుకుని నీళ్లు తెచ్చుకున్నామని వివరించారు. పాలమూరు – రంగారెడ్డి పథకానికి అడ్డంకులన్నీ తొలగిపోయాయని, త్వరలోనే నీళ్లన్నీ రాబోతున్నాయని స్పష్టం చేశారు. దేవరకద్ర నియోజకవర్గ అభ్యర్థి వెంకటేశ్వర రెడ్డి మంచి వ్యక్తని పట్టుబట్టి 30 చెక్ డ్యాంలు మంజూరు చేయించి లక్ష ఎకరాల్లో వరి పండించేలా చేశారని గుర్తు చేశారు.

### గద్వాలను గబ్బు పట్టించారు

గద్వాలను గబ్బు పట్టించిన వారెవరని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. గద్వాల ప్రాంతానికి ఘన చరిత్ర ఉందని, ప్రపంచంలోనే అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన జోగులాంబ అ మ ్మవారు కొలువైన ప్రాంతానికి ఆ పేరు పెట్టుకున్నామని వివరించారు. ఇక్కడ బోయ, వాల్మీకి సోదరులు ఎక్కువగా ఉంటారని, ఆంధ్రాలో వారు ఎస్టీలని, ఇక్కడ మాత్రం వారు బీసీలని చెప్పారు. తెలంగాణలో వాల్మీకి, బోయ తెగలను ఎస్టీల్లో కలిపేందుకు తాను ప్రయత్నించినట్లు గుర్తు చేశారు. దీనిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపించినా ఫలితం లేదని పేర్కొన్నారు. 'మాజీ సీఎం నీలం సంజీవరెడ్డి వాల్మీకి, బోయలకు అన్యాయం చేశారు. ఆనాడు వారిని ముంచింది కాంగ్రెస్ ముఖ్య మంత్రే. ఆర్డీఎస్ కాలువను ఆగం పట్టించిన పార్టీ కాంగ్రెస్సే' అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ప్రాంతాన్ని జిల్లా కేంద్రం చేసుకున్నామని, ఇవాళ నెట్టెంపాడు కింద లక్షా 60 వేల ఎకరాలను నీరు పారుతోందని కేసీఆర్ వివరించారు. ర్యాలంపాడు రిజర్వాయర్ పెద్దగా చేసి గద్వాలను పచ్చగా మార్చుకున్నామని, గట్టు మండలానికి నీళ్లు కావాలని ఎత్తిపోతల పథకం కూడా తెచ్చామని చెప్పారు. అన్ని రకాలుగా గద్వాల అభివృద్ధి జరిగిందని, ప్రజలకు మంచి చేయాలని అహర్నిశలు శ్రమిస్తోన్న బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణమోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### తెలంగాణను ఉత్తగానే ఇవ్వలేదు

తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిందని కేసీఆర్ అన్నారు. దేశంలోని 33 పార్టీల మద్దతు కూడగడితే 14 ఏండ్ల తర్వాత తెలంగాణ ఇచ్చారే తప్ప... ఉత్తిగనే ఇవ్వలేదన్నారు. రాష్ట్రాన్ని సాధించిన పదేండ్లలో పాలమూరులోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేలా చూశామన్నారు. నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తిలు పూర్తిచేసి, నీళ్లు తెచ్చుకున్నామన్నారు. కోయిల్ సాగర్ లిఫ్ట్ పనులను పూర్తిచేసి నీళ్లను కూడా అందిస్తున్నామన్నారు. ఇటీవలే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలోనే ఆ నీళ్లు కూడా రాబోతున్నాయని కేసీఆర్ తెలిపారు. తక్కువ నష్టంతో, ఎక్కువ నీళ్లు నిలిచేందుకు దేవకరకద్రలోని కరివెన రిజర్వాయర్ మరి కొద్ది నెలల్లో పూర్తి కానుందన్నారు. దీని వల్ల మరో 60 వేల ఎకరాలకు నీళ్లు రాబోతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఒక్క దేవరకద్ర నియోజకవర్గంలోనే లక్షా యాభై వేల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. అలాగే బీఆర్ఎస్ మేనిఫెస్టోలో చెప్పిన విషయాలన్నింటినీ అమలు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు.

### సీఎం కేసీఆర్ నాలుగు సభల్లో సీఎం ప్రసంగం

తెలంగాణ వీణ , హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్ దేవరకద్రకు బయలుదేరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ దేవరక్రదతోపాటు నారాయణపేట, మక్తల్, గద్వాల్ నియోజకవర్గాల్లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం ప్రసంగించనున్నారు. వాస్తవానికి ఇప్పటికే దేవరకద్ర ప్రజా ఆశీర్వాద సభ ముగియాల్సి ఉండగా.. తన హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం కారణంగా ఆలస్యమైంది. ఇవాళ ఉదయం సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి హెలిక్యాప్టర్‌లో బయలుదేరారు. అయితే హెలిక్యాప్టర్ బయలుదేరిన కాసేపటికే దానిలో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలెట్ గుర్తించాడు. వెంటనే ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోనే దాన్ని సేఫ్ ల్యాండింగ్ చేశారు. లిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం కారణంగా ఆలస్యం కావడంతో ఇవాళ


# సహకార రంగం బలోపేతం

తెలంగాణ వీణ ,ఏపీ బ్యూరో : ఏలూరు/నవంబర్6: డబ్ల్యూ జి డి సి ఎం ఎస్ ఏలూరు హెడ్ ఆఫీస్ ను భారత ప్రభుత్వ అధ్వర్యంలో ని కేంద్ర సహకార శాఖఎన్ సి సి టి స్టేట్ కోఆర్డినేటర్ Dr. డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ ఏలూరు జిల్లా కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్ సూచన మేరకు జిల్లా సహకార అధికారులతో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా డబ్ల్యూ జి డి సి ఎం ఎస్ యొక్క పని తీరును వ్యాపార కార్యకలాపాలను సమీక్షించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేసినారు వారు మాట్లాడుతూ సహకార రంగాన్ని బలోపేతం చేయటానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించి నారు ఇందులో భంగంగా వివిధ రంగాల నిపుణులతో కమిటీలు ఏర్పాటు చేసి సహకార వ్యవస్థ లో వున్న బలహీనత లని లోపాలని సరిదిద్ది సహకార సంస్థల ఆదాయ వనరులు పెంచుతూ వాటిని ఆర్థిక స్వావలంబన దిశగా ఒక నూతన కేంద్రీయసహకార విధానాన్ని రూపొదిం చే వీలుగా మాజీ కేంద్ర మంత్రి శ్రీ సురేష్ ప్రభు గారి ఆధవర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఆ కమిటీ యొక్క ఆలోచన ఏమిటంటే ఒక స్వేచ్ఛాయుత వాతావరణం లో ఏ విధమైన రాజకీయ వత్తిడి గానీ లేకుండా సహకార వ్యవస్థ వారి వనరులు దృష్టిలో పెట్టుకొని సభ్యులు సేవలు ఏ విధంగా అందించగలిగితే వారి యొక్క ఆర్థిక ఆర్థిక స్థాయి పెరుగుతుంది తద్వారా వాళ్ల కాళ్ళ మీద వాళ్లు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడే స్టేజికి సహకార సంఘాలను తీసుకురావడం తద్వారా సహకార వ్యవస్థన సహకార వ్యవస్థలో వ్యవసాయ ఉత్పత్తులు పెంచే విధంగా మరియు పరిరక్షించే విధంగా కొత్త పథకాలు ద్వారా సంస్థలను బలోపేతం చేయటం ముఖ్యంగా నూతన వ్యవస్థను సహకార రంగంలో నే దేశి స్థాయిలోనే పరీక్షించే పరిరక్షించాలని ఆలోచనతో రకరకాల కొత్త పథకాలతో కేంద్ర ప్రభుత్వం వివిధ రకాల ఆలోచనలు చేసి సహకార రంగాన్ని దేశీ స్థాయిలోని ఒక డేటా బేస్ ను ఏర్పాటు చేయటం జరిగింది ఇందులో 2,64,000 సహకార సంఘాలు నమోదు చేసుకోవడం జరిగింది అలాగే ఈ సహకార వ్యవస్థను చేయడానికి వీలుగా కేంద్ర బడ్జెట్లో 167 కోట్లు రూపాయలు కేటాయించడం జరిగింది మరియు దేశస్థాయిలో 2 రెండు లక్షల మల్టీపర్పస్ సొసైటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది వీటి ద్వారా రకరకాల సేవలందించేందుకు వీలుగా సహకార చట్టాలను సహకార సంఘాల బై లా మార్పులు చేసి కొత్త విధానం కొత్తబైలాలను రూపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది తద్వారా ముఖ్యంగా మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అంగీకారం తెలపడం జరిగింది సహకార సంఘాల బలో పెతం కోసం వీటి యొక్క ఆదాయ వనరులు పెంచడం కోసం కొన్ని కేంద్ర పథకాలను ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యంగా ప్రాథమిక సహకార సంఘాల సంఘాలకు గోదాములు నిర్మించడం వ్యాపారానికి అనుకూలమైన అనుకూలతలు కల్పించడం అంకుల్ కల్పించడం మరియు కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా సహకార సంఘాలను మార్పు చేయటం తద్వారా రైతులకు తక్కువ ధరకు ఎరువులను అందించటం అంగీనం కోసం కొన్ని మార్గదర్శకాలను రూపొందించడం జరిగింది రూపొందించడం జరిగింది మరియు వ్యవసాయ ఉత్పత్తులను రైతులు తగినంత మత్తత తగినంత మద్దతు ధర కల్పించడం కోసం కృషి చేయడం జరుగుతుంది మరియు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే విధంగా తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది మరియు ఈ నూతన విధానంలో భాగంగా మూసివేయబడిన చెక్కర కర్మాగారాలను తిరిగి తెరిపించడం వాటి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించడం కోసం కృషి చేయడం జరుగుతుంది కృషి చేయడం జరుగుతుంది ఇందు కోసం ఎన్ సి డి సి ద్వారా పదివేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది రాబోయే రోజుల్లో ప్రపంచంలోని తొలిసారిగా నేషనల్ కోపరేటివ్ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం జరుగుతుంది దీని ద్వారా పాలవర్గంలోనూ మరియు సిబ్బంది లోను నైపుణ్యతని సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయడం జరుగుతుంది తద్వారా వ్యవస్థను బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుంది అంతేకాకుండా సహకార సంస్థలు బలపటానికి మినహాయింపు కల్పించడానికి కృషి చేయడం జరుగుతుంది ఇందులో భాగంగా రాబోయే మూడు రోజులు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం మరియు కమిషనర్ గారి సూచన మేరకు సహకార వ్యవస్థలో ఉండే ముఖ్యం





## సజ్జల వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన షర్మిల



తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటుగా స్పందించారు. గతంలో తాను తెలంగాణలో కొత్త పార్టీ స్థాపించినప్పుడు తమకేమీ సంబంధం లేదన్న సజ్జల, ఇప్పుడు తాను కాంగ్రెస్ కు మద్దతిస్తుంటే ఎందుకు మాట్లాడుతున్నారని షర్మిల ప్రశ్నించారు. తనపై మాట్లాడడం కాదని, ఏపీ పరిస్థితులపై కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యల పట్ల సజ్జల స్పందించాలని హితవు పలికారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపే శక్తి కాంగ్రెస్ కే ఉందని, అందుకే ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నానని షర్మిల స్పష్టం చేశారు. "నేను తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెట్టిన మొట్టమొదటి రోజే... ఆమె పార్టీ పెడితే మాకేంటి సంబంధం అన్న వ్యక్తి సజ్జల. ఇవాళ ఆయన ఏ సంబంధం ఉందని మాట్లాడుతున్నారు? నేనయితే ఏ సంబంధం లేదనే అనుకుంటున్నాను. మరి మీరు మాట్లాడుతున్నారంటే సంబంధం కలుపుకుంటున్నారని అనుకోవాలా? దీనికి సజ్జల సమాధానం చెప్పాలి. ఓవైపు సీఎం కేసీఆర్ బహిరంగంగానే సింగిల్ రోడ్ అయితే ఆంధ్రా, డబుల్ రోడ్ అయితే తెలంగాణ... చీకటి అయితే ఆంధ్రా, వెలుగు అయితే తెలంగాణ అంటున్నారే... దీనికి సజ్జల ఏం సమాధానం చెబుతారు?" అని ప్రశ్నించారు.

..స్కూళ్లలో నాడు– నేడు ద్వారా వచ్చిన మార్పులు చెప్పాలి. ఆర్బీకేల్లాంటి వ్యవస్థతో పాటు, వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు గురించి చెప్పాలి. పారదర్శకత ఏరకంగా పాటిస్తున్నామో వివరించాలి. సోషల్ ఆడిట్ ద్వారా నాణ్యంగా అందుతున్న సేవల్ని వివరించాలి. దిశ యాప్ ద్వారా అందుతున్న సేవలు తదితర అంశాలన్నింటి పైనా చెప్పాలి. మొత్తంగా గత నాలుగున్నరేళ్లలో ఈ పాలనలో వచ్చిన విప్లవాత్మక మార్పులు గురించి వారికి తెలియజేయాలి'' అని అన్నారు.

ఇది చాలా ముఖ్యమైన అంశం

ఆర్థిక ప్రగతిలో గతంలో ఎలా ఉండేవాళ్లం? ఇప్పుడు ఎలా ఉన్నాం? అనే అంశాలపై మరీ ప్రజలకు వివరాలను తెలియజేయండి. డీబీటీ, నాన్‌డీబీటీ, గ్రామంలో లబ్ధిదారుల గురించి పూర్తి అవగాహన కల్పించండి. జరిగిన మంచిపై ఆధారాలు చూపించండి. మరీ ముఖ్యంగా.. ఈ ప్రభుత్వంలో వచ్చిన మార్పుల్ని వివరించండి. సంక్షేమ పథకాల అవగాహన కల్పించడంతో పాటు ఆ పథకాలను ఏరకంగా వాడుకోవాలనేది తెలియజేయండి.

ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా బోర్డులు పెట్టి.. ఏయే పథకంద్వారా ఎంత మందికి లబ్ధి పొందిదన్నదీ ఆ బోర్డుల ద్వారా వివరించండి. డీబీటీ ఎంత? నాన్ డీబీటీ ఎంతో వివరాల్ని పొందుపరచండి. నాడు – నేడు ద్వారా చేసిన ఖర్చు.. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్స్ కోసం ఎంత ఖర్చు చేశామో తెలియజేయండి. అలాగే గడపగడపకూ మన ప్రభుత్వం ద్వారా గుర్తించిన ప్రాధాన్యతా కార్యక్రమాలకోసం చేసిన ఖర్చును వివరించండి.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫైబర్ నెట్ కుంభకోణంలో రూ. 114 కోట్లు దుర్వినియోగమయ్యామని సీఐడీ ఇప్పటికే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసింది. ఈ కేసులో ఏ1 గా వేమూరి హరికృష్ణ, ఏ–11 గా టెర్రా సాఫ్ట్ ఎండీ తుమ్మల గోపీచంద్ పేర్లు ఉండగా.. చంద్రబాబు పేరును ఏ–25 గా సీఐడీ చేర్చింది.

**సీఐడీ ప్రతిపాదనల్లో ఉంది ఏంటంటే..**

తుమ్మల గోపీచంద్, ఆయన భార్య పావని పేర్లపై హైదరాబాద్ శ్రీనగర్ కాలనీ, యూసఫ్ గూడ, జూబ్లీహిల్స్ కాలనీ, చిన్నమంగళారం లలో ఉన్న ఇళ్లు, వ్యవసాయ క్షేత్రాలునెటాప్స్ ఫైబర్ సొల్యూషన్స్ డైరక్టర్ కనుమూరి కోటేశ్వరరావుకి చెందిన గుంటూరు, విశాఖ కిర్లంపూడి లే అవుట్ లోని ఇళ్లు.

మొత్తంగా అటాచ్ చేసే ఆస్తుల్లో గుంటూరులో ఇంటి స్థలం, విశాఖపట్నంలో ఓ ఫ్లాట్, హైదరాబాద్‌లోని నాలుగు ఫ్లాట్లు, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో వ్యవసాయ భూమి. హోంశాఖ ఉత్తర్వుల నేపథ్యంలో సీఐడీ ఆ స్థిరాస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతించాలని కోరుతూ విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో పిటిషన్‌ను దాఖలు చేసింది.

## సీఎం వైయస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్



తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టీ కృష్ణబాబు, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఆర్ధికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ ఎం గిరిజాశంకర్, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ( కోవిడ్ –19) కార్యదర్శి డాక్టర్ మంజుల, ఆరోగ్యశ్రీ సీఈఓ ఎం ఎన్ హరీంధిర ప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్ రెడ్డి, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తిరుగులేని దీక్షకు సంకేతం ప్రజా సంకల్పం

తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : తిరుగులేని దీక్షకు సంకేతం ప్రజా సంకల్ప యాత్ర అని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు కితాబిచ్చారు.

ఆ రోజు విపక్ష నేత హోదాలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు ఇవాళ (నవంబర్ ఆరు, 2023తో) ఆరేళ్లు పూర్తయ్యాయి. నాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ టౌన్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత దివంగత నేత వైయస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా..మంత్రి ధర్మాన మాట్లాడుతూ...పాదయాత్రలో గుర్తించిన అంశాలను,పాలనకు అనుగుణంగా పలు మార్పులు చేసి,ఉన్న చట్టాల్లో సవరణలు చేస్తూ..నీతివంతంగా పాలన సాగిస్తున్నాం. క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. గతంలో రాజకీయం పార్టీ కార్యకర్త అంటే,అధికారంలోకి వచ్చేందుకు తోడుగా ఉన్న పార్టీ సేవకులు అని మాత్రమే అనుకునే వారు. వారి సంక్షేమం మాత్రమే చూసి,మిగిలిన వర్గాలకు మొండి చేయి చూపించేవారు. కానీ ఇవాళ వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వివక్షకు తావే లేకుండా పాలన సాగిస్తున్నాం. అన్ని వర్గాలకూ అన్ని పార్టీలకూ చెందిన వారికీ కులం మతం అన్న పట్టింపు లేకుండా, బేధ భావానికి తావే లేకుండా పనిచేస్తున్నాం. పథకాలు అందిస్తున్నాం. భారత రాజ్యాంగం లో ఉన్న అంశాలను ఏర్పాటైన ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాల్సి ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఏర్పాటైన ప్రభుత్వాలు అర్హులయిన అందరినీ సమానంగా చూడాల్సిన బాధ్యత ఉంది. గడిచిన 75 ఏళ్లలో చాలా ప్రభుత్వాలు ఆ విధంగా చేయలేదు. కానీ..ఇందుకు భిన్నంగా నాడు వైయస్ఆర్ చేస్తే..నేడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నారు. అన్ని వర్గాల ఉన్నతికీ పాటుపడుతున్నారు. ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆ రోజు మా పార్టీకి ఓటు వేయని వారు కూడా ఈ రోజు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ను విమర్శించడం లేదనే అంశాన్ని గ్రామాల్లోకి వెళ్లి నప్పుడు తెలుస్తోంది.మీ అందరి మద్దతుతో అధికారంలోకి వచ్చిన పార్టీ ఈ రోజు ఇన్ని సంస్కరణలు చేస్తూ ఉంటే.. పార్టీ శ్రేణులకు గౌరవం పెరిగింది. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ విషయంలో అధికారులు కానీ,పార్టీ శ్రేణులు కానీ ఎవ్వరూ అవినీతికి తావు ఇవ్వడం



లేదు. అలానే 2.3 లక్షల కోట్లు డీబీటీ ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అందజేశాం. లబ్ధిదారుల ఆత్మ గౌరవం దెబ్బతినకుండా పథకాలు వర్తింప జేశాం. వీరంతా స్వేచ్ఛగా,ఎవ్వరికీ సలాం కొట్ట కుండా పథకాల ద్వారా ఆర్థిక లబ్ధిని అందుకున్నారు. ఇదంతా మనం ప్రాతినిధ్యం వహిస్తున్న వైయస్ఆర్‌సీపీ కి అధికారం రావడం వల్లనే సాధ్యం అయ్యిందని మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు.ఆ రోజు పాదయాత్రలో భాగంగా నాన్న వైయస్ఆర్ స్ఫూర్తితో ఏడాదిన్నర పాటు శక్తివం చన లేకుండా రాష్ట్రం మొత్తం తిరిగారు, ప్రతి ఒక్కరినీ పలకరించారు. పౌరుల ఆవేదన చూశారు, కన్నీరు చూశారు. అప్పటి నుంచి సమాజనని మార్చాలి అని దృఢ సంకల్పం ఏర్పరుచుకున్నారు..జగన్. ఏ సమస్య సీఎం వైయస్ జగన్ ముందుకు వచ్చిన ప్రతి దానికి ఒక గొప్ప పరిష్కారం చూపించగలుగుతు న్నారు. గొప్ప ముఖ్య మంత్రి ఆయన. అందుకు కారణం తన పాద యాత్రలో ప్రజల కష్ట నష్టాలు దగ్గర నుంచి చూడడం..ఆరోజు ప్రజలతో మమేకంఅయి వారి కష్ట,సుఖాలను తెలుసుకోవడం.

## పురంధేశ్వరిని తప్పించేస్తారా...?

తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : బీజేపీ దగ్గుబాటి పురంధేశ్వరిని ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ గా ప్రకటించినపుడు చాలా మంది ఆశ్చర్యపోయారు. ఇది ఏ రకమైన డెసిషన్ అయి ఉంటుంది అని కూడా ఆలోచించారు. ఎందుకంటే పురంధేశ్వరి 2014 ఎన్నికల ముందు బీజేపీలో చేరినా టోటల్ బీజేపీ క్యాడర్ తో ఆమె మమేకం అయినది పెద్దగా లేదని అంటారు. ఇక ఆమెకు ఇచ్చిన పార్టీ పదవులు అన్నీ జాతీయ స్థాయిలోనే ఉన్నాయి. అలాగే ఆమెను ఇతర రాష్ట్రాలలో పార్టీ ఇంచార్జిగా నియమించారు. ఇక ఆమె కేంద్ర మంత్రిగా ఒక పర్యాయం పనిచేశారు. రెండు సార్లు లోక్ సభకు ఎన్నిక అయ్యారు. దాంతో ఏపీ రాజకీయాల పట్ల గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ పట్ల ఆమెకు ఉన్న అవగాహన ఎంతవరకూ అన్నది కూడా కొందరు ఆలోచించారు. పార్టీని నడపడం అన్నది కష్టమైన బాధ్యత. అందులో సిద్ధాంతబద్ధంగా నడిచే బీజేపీ లాంటి పార్టీకి లీడ్ చేయడం ఇంకా కష్టం. కన్నా లక్ష్మీనారాయణ వంటి వారు మూడు దశాబ్దాలకు



పైగా తెలుగు రాజకీయాల్లో ఢక్కామెక్కీలు తిని కూడా బీజేపీ ప్రెసిడెంట్ గా పూర్తి స్థాయిలో నిభాయించలేకపోయారు. ఇక ఆరెస్సెస్ నుంచి బీజేపీ లోకి వచ్చి నాలుగు దశాబ్దలా పాటు పార్టీకి సేవ చేస్తూ వచ్చిన సోము వీర్రాజు వల్ల కూడా బీజేపీ ప్రెసిడెంట్ బాధ్యతలు పెద్దగా సాధ్యపడలేదు అంటారు. బీజేపీ విషయం చూస్తే పొత్తుల పార్టీగా ఉండడం వల్ల వివిధ సందర్భాలలో టీడీపీతో పొత్తు పెట్టుకుని ముందుకు సాగడం వల్ల ఆ పార్టీలో ప్రో బీజేపీ వర్గం ఉంది అని అంటారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ వైపు వారి మీద ఎంతో కొంత అభిమానం చూపే వారూ ఉన్నారని చెబుతారు. వీటికి మించి ఆది నుంచి బీజేపీలో ఉంటూ పార్టీ కోసం ముందుకు సాగే అసలైన క్యాడర్ కూడా ఉంది. ఇలా వర్గాలను అన్నింటికీ కో ఆర్డినేట్ చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించడం బిగ్ టాస్క్. ఇక పురంధేశ్వరి అయితే ఈ విషయంలో విఫలం అవుతున్నారని అంటున్నారు. ఆమెకు ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పదవి ఎందుకు ఇచ్చారు అన్నది తాను వేరే విధంగా అర్థం చేసుకుంటున్నారా అన్నది కూడా సందేహంగా ఉంది అంటున్నారు.


## లోకేష్ ఢిల్లీలో ఏం చేస్తున్నట్లు...?



తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : టీడీపీ అధినేత చంద్రబాబు మధ్యంతర బెయిల్ పిటిషన్ మీద బయటకు వచ్చేశారు. ఆయన ఈ నెల 28 వరకూ హాయిగా ఉండొచ్చు. ఈ లోగా రెగ్యులర్ బెయిల్ కనుక వచ్చేస్తే బే ఫికర్ గా ఉండొచ్చు. ప్రస్తుతం బాబు హైదరాబాద్ లో ఉంటున్నా ఆయన మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేరు, అలాగే రాజకీయ సభలలో కూడా ప్రసంగాలు చేయలేరు. ఈ టైం లో జనంలో ఉంటూ టీడీపీని ముందుకు తీసుకెళ్ళాల్సిన ఆయన తనయుడు, టీడీపీ భావి వారసుడు నారా లోకేష్ ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు, ఏమి చేస్తున్నారు అన్నదే కీలకమైన చర్చగా ఉంది. నారా లోకేష్ గత కొన్ని రోజులుగా ఢిల్లీలో ఉన్నారని అంటున్నారు. నిజానికి చంద్రబాబు తో లోకేష్ ఉంటారని, ఆయన ఇచ్చే రాజకీయ సూచనలు తీసుకుంటారని, తద్వారా పార్టీకి దిశా నిర్దేశం చేస్తూ జోరెత్తిస్తారని అంటున్నారు. చంద్రబాబు రాజమండ్రి జైలు నుంచి గుంటూరు జిల్లాలోని ఆయన నివాసం దాకా జరిగిన భారీ ర్యాలీ తప్పించి ఏపీలో టీడీపీ యాక్టివిటీ అయితే గత కొద్ది రోజులుగా లేదు ఇక తెలంగాణాలో పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు దాంతో అక్కడ కూడా చడీ చప్పుడు లేదు. గత రెండు నెలలుగా చూస్తే టీడీపీ పెద్దగా రాజకీయ సందడి చేయకుండానే ఉంది. మరి బాబు బయటకు వచ్చిన తరువాత అయినా ఆయన పరోక్షంగా పార్టీ పరుగులు తీస్తుంది అనుకుంటే అదేమీ జరగడంలేదు. నారా లోకేష్ వెళ్ళి ఢిల్లీలో కూర్చున్నారు అని ప్రచారం సాగుతోంది. బాబు జైలులో ఉంటే న్యాయ నిపుణులతో లోకేష్ చర్చలు జరుపుతున్నారు అని అంటూ వచ్చే వారు. ఇపుడు అయితే అలాంటి పరిస్థితి లేదు. క్వాష్ పిటిషన్ మీద వాదనలు పూర్తి అయ్యాయి. తీర్పు ని ఈ నెల 8న వెలువరిస్తారు. అందువల్ల ఆ విషయంలో అయితే లోకేష్ ఢిల్లీ వెళ్ళి చర్చలు జరుపుతున్నారు అనుకోవడానికి లేదు. మరి లోకేష్ కి ఢిల్లీలో పని ఏముంది అన్నదే చర్చగా ఉంది. సరిగ్గా ఇక్కడ మరో రకమైన ప్రచారం సాగుతోంది. లోకేష్ ఢిల్లీలో రాజకీయ చర్చలకు తెర తీస్తున్నారు అని అంటున్నారు. తెలంగాణా ఎన్నికలను తెలుగుదేశం పార్టీ చాలా సీరియస్ గా తీసుకుంటోంది. టీడీపీ వ్యూహం అయితే కాంగ్రెస్ కచ్చితంగా గెలవాలి అని అంటున్నారు.

## పవన్ పోటీ చేసే స్థానం ఫిక్స్

తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : స్కిల్ డెవలప్ మెంట్ స్కాం కేసులో అరెస్టైన టీడీపీ అధినేత చంద్రబాబు ఇటీవల ఆరోగ్య సమస్యల కారణంగా హైకోర్టు ఇచ్చిన షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. దీంతో... రాజకీయంగా చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఒకవేళ ఈ నెల 28న మళ్లీ రాజమండ్రి సెంట్రల్ జైల్లో లొంగిపోవాల్సి వస్తే టీడీపీ–జనసేన చేపట్టాల్సిన పనులపైనా దిశానిర్దేశం చేస్తున్నారని అంటున్నారు. ఇదే సమయంలో పవన్ పోటీచేయబోయే స్థానంపై కూడా ఒక క్లారిటీకి వచ్చారని తెలుస్తుంది. అవును... జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై టీడీపీ – జనసేన మధ్య స్పష్టత వచ్చిందని తెలుస్తుంది. ఇందులో భాగంగా గతేన్నికల్లో ఓడిపోయిన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గం నుంచే పవన్ కల్యాణ్ మరోసారి పోటీ చేయాలనే నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. ఈ ప్రతిపాదనకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎదుట పెట్టగా... ఇద్దరూ సానుకూలంగా స్పందించారని సమాచారం. అయితే పొత్తులో భాగంగా జనసేనకు ఎన్ని సీట్లు ఇస్తున్నారు, ఎక్కడెక్కడ ఇవ్వబోతున్నారు అనే విషయంపై మాత్రం చంద్రబాబు ప్రస్తుతానికి క్లారిటీ ఇవ్వలేదని తెలుస్తుంది. ప్రస్తుతానికి పవన్ కల్యాణ్ పోటీచేయబోయే స్థానంపై మాత్రమే తేల్చి చెప్పినట్లు తెలుస్తుంది. అన్నీ అనుకూలంగా జరిగితే ఈ నెల 28లోపు ఈ విషయంపై బాబు ఈ విషయంపై ఒక స్పష్టత ఇస్తారని సమాచారం. ఈలోపు స్కిల్ స్కాం కేసులో క్వాష్ పిటిషన్ పై క్లార్టీ ఎలాగూ వచ్చేస్తుంది కాబట్టి.. మిగిలిన



నిర్ణయాలు ఆ తీర్పు అనంతరం ఉంటాయని తెలుసుంది. బీయారెస్ జాతీయ పార్టీ కాదా కేసీయార్...? కాగా... 2014 ఎన్నికల్లో టీడీపీ–బీజేపీ కూటమి కి అన్ కండిషనల్ గా మద్దతు ఇస్తూ ఎన్నికల్లో పోటీచేయని పవన్ కల్యాణ్.. 2019 ఎన్నికల్లో బరిలోకి దిగారు. ఇందులో భాగంగా... విశాఖ జిల్లా గాజువాక, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా భీమవరం నుంచి పోటీ చేశారు. అయితే భీమవరంలో వైసీపీ అభ్యర్థి గ్రంథి శ్రీను చేతిలో 8,357 ఓట్ల తేడాతో ఓడిపోయిన పవన్ కల్యాణ్... గాజువాకలో వైసీపీ అభ్యర్థి తిప్పల నాగిరెడ్డిపై 14,520 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఈ రెండింటిలోనూ భీమవరంలోనే కాస్త తక్కువ తేడాతో ఓడిపోయారు. ఇదే సమయంలో ఈ దఫా టీడీపీ – జనసేన మధ్య పొత్తు కూడా ఉండటంతో భీమవరం అయితేనే సేఫ్ అని పవన్ ఫిక్సయ్యారని.. ఆయన చేయించుకున్న సర్వే ఫలితాలు కూడా ఆ విషయాన్ని బలపరుస్తున్నాయని తెలుస్తుంది. అయితే... ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కూడా పోటీచేయాలని పవన్ భావిస్తున్నారంట.



### కేసీఆర్ వ్యాఖ్యలపై జగన్ నోరు విప్పాలి

తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : ఏపీ ముఖ్య మంత్రి జగన్ గత నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్రంలోని రోడ్ల గురించి పట్టించుకోలేదని టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా విమర్శించారు. జగన్ పాలనపై తెలంగాణ సీఎం, మంత్రులు కూడా హేళన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రం పరువును జగన్ రోడ్డున పడేశారని అన్నారు. ప్రజల అవస్థలను జగన్ పట్టించుకో వడం లేదని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. పక్కరాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై జగన్ నోరు విప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యల వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేశారు




జాతీయం

# ప్రమాదస్థాయిలో వాయు కాలుష్యం..




తెలంగాణ వీణ , జాతీయం : దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యం కోరల్లో చిక్కుకుంది. రోజురోజుకీ వాయు నాణ్యత దారుణంగా పడిపోతుంది. మితిమీరిన కాలుష్యంతో నగర వాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. నగరాన్ని పొగ మంచు కమ్మేసింది. గత నాలుగు రోజులు కాలుష్యం ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో వాయు నాణ్యత సూచీలు క్రమేపీ క్షీణిస్తున్నాయి. సోమవారం వాయు నాణ్యత సూచి(ఏక్యూఐ) 437కు చేరిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. ఈ క్రమంలో కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో మరోసారి సరి– బేసి విధానాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర పర్యావరణశాఖ మంత్రి గోపాల్ రాయ్ వెల్లడించారు. నవంబర్ 13 నుంచి 20 వరకు ఈ విధానం అమల్లో ఉండనున్నట్లు పేర్కొన్నారు. ఈ విధానం ప్రకారం.. వాహన రిజిస్ట్రేషన్ నంబరు చివర సరి సంఖ్య ఉన్న వాహనాలు ఒక రోజు, బేసి సంఖ్య ఉన్న వాహనాలు మరో రోజు రోడ్లపైకి రావాల్సి ఉంటుంది.ఈ మేరకు దేశ రాజధానిలో కాలుష్య సంక్షోభంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో పర్యావరణవాఖ మంత్రి గోపాల్ రాయ్ సోమవారం సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే సరి–బేసిపై నిర్ణయం తీసుకున్నారు. అంతకముందు వెల్లడించిన దాని ప్రకారం BS3 పెట్రోల్, BS4 డీసిల్ కార్లను నిషేధం సైతం కొనసాగుతుందని మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు.

## ఇదేందయ్యా ఇది?
# నేను ఎప్పుడూ చూడలే





తెలంగాణ వీణ , జాతీయం : ప్రపంచంలో అణువణువునా ఆహార ప్రియులు కనిపిస్తారు. ఈ ఫుడ్ లవర్స్ కారణంగానే కొత్త ప్రయోగాలతో వినూత్న ఆహారాలు పుట్టుకొస్తుం టాయి సోషల్ మీడియాలో వంటల ప్రయోగాలకు సంబంధించిన వీడియోలు లెక్కలేనన్ని కనిపిస్తాయి. తాజాగా ఒక వీడియో హల్‌చల్ చేస్తోంది. ఒక మహిళ ఉడికించిన బంగాళ దుంపలు, బిస్కెట్లు కలిపి వినూత్న రీతిలో పకోడీలు తయారు చేసింది. ఈ వీడియో చూసిన వారంతా రకరకాల కామెంట్లు చేస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వీడియో మొదట్లో ఆ మహిళ పకోడీల తయారీకి వినియోగించే శనగపిండిలో బిస్కెట్లను ముంచడాన్ని గమనించవచ్చు. ఆ తరువాత వాటిని ఆమె వేడి నూనెలో వేయిస్తుంది. అయితే వీడియోలో ఇక్కడే ట్విస్ట్ ఉంది. ఆమె ఈ బిస్కెట్ పకోడీలను వేయించడానికి ముందు.. మొదటగా బంగాళాదుంపలను ఉడకబెట్టి మెత్తగా చేస్తుంది. దానికి వేయించిన మసాలా దినుసులు కలుపుతుంది.

## సీఐసీగా హీరాలాల్
# ప్రమాణస్వీకారం




తెలంగాణ వీణ , జాతీయం : ప్రధాన సమాచార కమిషనర్ గా హీరాలాల్ సమరియా సోమవారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాజా నియామకంతో సీఐసీగా బాధ్యతలు చేపట్టిన తొలి దళిత వ్యక్తిగా హీరాలాల్ సమరియా నిలిచారు. సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ స్టేట్ ఇన్ఫర్మేష్ కమిషన్లలో (ఎస్ఐసీలు) ఖాళీలను భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో తాజా నియామాకం జరిగింది. ఖాళీలు భర్తీ చేయని పక్షంలో ఆర్టీఐ చట్టం–2005కు జీవం లేనట్టేనని సీజేఐ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పర్డీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది.

# నామినేషన్ వేసిన సీఎం



తెలంగాణ వీణ , జాతీయం : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. సదర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన నామినేషన్ వేశారు. గెహ్లాట్ వెంట ఆయన కుమారుడు వైభవ్ గెహ్లాట్ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. నామినేషన్ వేసే ముందు గెహ్లాట్ తన సోదరి ఆశీస్సులు తీసుకున్నారు. 1998 నుంచి సదర్‌పర నియోజకవర్గం గెహ్లాట్‌కు కంచుకోటగా ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి 63 శాతం ఓట్లు ఆయన గెలుచుకున్నారు. ప్రధాన్ సేవక్ (సీఎం)గా తన బాధ్యతలను తాను సక్రమంగా నిర్వర్తించానని, తన అనుభవాన్ని ప్రజాసేవకే వినియోగించానని చెప్పారు. ఇక నిర్ణయం తీసుకోవాల్సింది ప్రజలేనని గెహ్లాట్ అన్నారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ హవా కనిపిస్తోందని, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. "గతంలో రాజస్థాన్ వెనుకబడిన రాష్ట్రంగా ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. ఇవాళ రాజస్థాన్‌లో ఎయిమ్స్, ఐఐటీలు, ఐఐఎంఎస్‌లు, ఇతర యూనివర్శిటీలు వచ్చాయి. నేను మొదటిసారిగా సీఎం అయినప్పుడు కేవలం 6 యూనివర్శిటీలు రాజస్థాన్‌లో ఉండేవి. ఇప్పుడు 100కు పైగా కాలేజీలు ఉన్నాయి. కాంగ్రెస్‌నే అధికారంలోకి తీసుకురావాలనే ఆలోచనలో ప్రజలు ఉన్నారు" అని గెహ్లాట్ చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నేత అయిన గెహ్లాట్ 2018 నుంచి సీఎంగా ఉన్నారు. తొలుత 1998 నుంచి 2003 వరకూ సీఎంగా పనిచేశారు. తిరిగి 2008 నుంచి 2013 వరకూ సీఎంగా ఉన్నారు.1999లో సదర్‌పుర నియోజకవర్గం ఉప ఎన్నికల్లో గెలిచిన ఆయన ఆ తర్వాత కూడా అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. 2003, 2008, 2013, 2018లో ఇక్కడి నుంచే గెలిచారు. 2018 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శంభు సింగ్ ఖెటసర్‌పై 45 వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. 1985, 1994, 1997లో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌గా ఆయన ఉన్నారు. 1982లో ఇందిరాగాంధీ ప్రభుత్వంతో పర్యాటక, పౌరవిమానయాన, క్రీడల శాఖ డిప్యూటీ మినిస్టర్‌గా, రాజీవ్ గాంధీ హయాంలో టూరిజం, సివిల్ ఏవియేషన్ శాఖ సహాయమంత్రిగా, పీవీ నరసింహారావు హయాంలో జౌళి శాఖ సహాయ మంత్రి (ఇండిపెండెంట్ చార్జ్)గా పనిచేశారు. 1990, 1993 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి తర్వాత 1998లో గెహ్లాట్ నాయకత్వంలో కాంగ్రెస్ భారీ విజయం సాధించింది.

# పోలీసు విచారణలో నిందితుని ట్విస్ట్!




తెలంగాణ వీణ , జాతీయం : బీహార్ రాజధాని పట్నా రైల్వే స్టేషన్‌లో ఆ సమయంలో కలకలం చెలరేగింది. రాజధాని, జన–శతాబ్ది, వందే భారత్ రైళ్లను పేల్చివేస్తామంటూ రైల్వే అధికారులకు బెదిరింపు లేఖ వచ్చింది. రాజేంద్ర నగర్ టెర్మినల్ స్టేషన్ మేనేజర్‌కు ఆగంతకుడు ఈ బెదిరింపు లేఖను పోస్ట్ ద్వారా పంపాడు. తాను ఈ మూడు రైళ్లను పేల్చకుండా ఉండాలంటే రైల్వే శాఖ తనకు రూ.1.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఈ విషయాన్ని స్టేషన్ మేనేజర్.. జీఆర్పీకి, స్థానిక పోలీసులకు తెలియజేశారు. ఈ కేసులో పోలీసులు ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తి మరొకరిని ఈ కేసులో ఇరికించాలని ఒక పథకం ప్రకారం స్టేషన్ మేనేజర్‌కు బెదిరింపు లేఖ పంపాడు.ఈ కేసులో కామత్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకు కామత్ విస్తుపోయే వివరాలను వెల్లడించాడు. కపిల్ దేవ్ అనే వ్యక్తిని ఇబ్బంది పెట్టాలని, పోలీసు కేసులో ఇరికించాలనే ఉద్దేశంతో కామత్ ఈ బెదిరింపు లేఖ రాశాడని పోలీసుల విచారణలో తేలింది. కామత్, కపిల్ దేవ్ మధ్య చాలా కాలంగా భూ వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో కామత్ జైలుకు కూడా వెళ్లాడు. జైలు నుంచి విడుదలైన అతను కపిల్‌దేవ్‌పై పగ తీర్చుకునే ఉద్దేశంతో ఈ పనిచేశాడని పోలీసులు తెలిపారు.


# మహిళా అధికారి హత్య కేసులో మాజీ డ్రైవర్ అరెస్టు



తెలంగాణ వీణ , జాతీయం : కర్ణాటకా అధికారి కేఎస్ ప్రతిమ(43) హత్య కేసులో అమె వద్ద డ్రైవర్‌గా పనిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పనిలో నుంచి తీసేసిన కక్షతోనే నిందితుడు ఈ ఘటనకు పాల్పడినట్లు తెలుస్తోం ది. నిందితుడు నేరాన్ని కూడా అంగీకరించినట్లు సమాచారం. నిందితుడు కిరణ్ గత ఐదేళ్లుగా గవర్నమెంట్ కాంటాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అధికారి ప్రతిమ గత పది రోజుల క్రిందటే కిరణ్‌ను విధుల నుంచి తప్పించారని వెల్లడించారు. అతని స్థానంలో మరో ఉద్యో గిని నియమించుకున్నట్లు తెలిపిన పోలీసులు.. ఈ కక్షతోనే నిందితుడు ప్రతిమను హత్య చేశారని అనుమానిస్తున్నారు. హత్య అనంతరం బెంగళూరు నుంచి దాదాపు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న చామరాజనగర్‌కు పారిపోయినట్లు గుర్తించారు. కర్ణాటకాలో గనులు, భూవిజ్ఞాన శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలు అందిస్తున్న కేఎస్ ప్రతిమ(43) శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ దారుణ హత్య జరిగింది. శనివారం రాత్రి ఎనిమిది గంటలకు కార్యాలయం నుంచి ఇంటికి ప్రతిమను కారులో డ్రైవరు డ్రాప్ చేసి వెళ్లాడు. కాసేపటికే ప్రతిమపై దాడి చేసిన కొందరు వ్యక్తులు.. ఆమెను హత్య చేసి అక్కడి నుంచి పారిపోయారు.

## గవర్నర్ల తీరుపై
# సుప్రీంకోర్టు అసంతృప్తి

తెలంగాణ వీణ , జాతీయం : రాష్ట్ర శాసనసభ ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటి విషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంబిస్తున్నారని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి సంస్కృతికి ముగింపు పలకాలని సూచించింది. పంజాబ్‌అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల విషయంలో గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ ఎటూ తేల్చకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం పొందిన బిల్లుల విషయంలో గవర్నర్లు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి. సుప్రీంకోర్టు వరకు ఈ విషయాల్ని లాగొద్దు. గవర్నర్లు ఆత్మపరిశీలన చేసుకోవాలి. వారు ప్రజాప్రతినిధులు కాదు" అని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, పంజాబ్ గవర్నర్ తీసుకున్న చర్యలపై తాజా స్థితి నివేదికను సమర్పించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఆదేశించింది. అనంతరం ఈ కేసును శుక్రవారానికి వాయిదా వేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో పంజాబ్ అసెంబ్లీ ఆమోదించిన 27 బిల్లుల్లో 22 బిల్లులకు పురోహిత్ ఆమోదం తెలిపారు. చాలా రాష్ట్రాల్లో సీఎంకు గవర్నర్‌లకు ఉన్న వైరంలాగే పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ప్రభుత్వానికి, గవర్నర్ కు మధ్య వైరం నెలకొంది. ఇటీవలే పంజాబ్ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల ఆమోదానికి గవర్నర్ తాత్సారం చేయడంతో ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. నవంబర్ 1న, పురోహిత్.. భగవంత్ మాన్‌కు లేఖ రాసిన కొన్ని రోజుల తర్వాత, మూడు ద్రవ్య బిల్లులలో రెండింటికి ఆమోదం తెలిపారు. సభలో ద్రవ్య బిల్లులు పెట్టాలంటే గవర్నర్ ఆమోదం తప్పనిసరి. అయితే, అక్టోబరు 19న సీఎంకు రాసిన లేఖలో గవర్నర్ మూడు ద్రవ్య బిల్లుల ఆమోదాన్ని నిలిపేశారు.



## నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు
# సీఎం దీపావళి బొనంజా



తెలంగాణ వీణ , జాతీయం : గ్రూప్–బి, సి నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. ఉద్యోగులకు రూ.7,000 చొప్పున దీపావళి బోనస్ ఇస్తున్నట్టు ప్రకటించింది. "గ్రూప్ బి నాన్ గెజిటెడ్, గ్రూప్ సి ఉద్యోగులకు రూ.7,000 చొప్పున బోనస్ ఇస్తున్నాం. ప్రస్తుతం ప్రభుత్వంలో 80,000 మంది గ్రూప్ బి, సి ఉద్యోగులు పని చేస్తున్నారు. బోనస్ కింద రూ.56 కోట్లు వెచ్చిస్తున్నాం" అని ఒక వీడియో సందేశంలో సీఎం కేజ్రీవాల్ తెలిపారు. విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల కల్పన, ప్రజాసేవల రంగంలో గత ఎనిమిదేళ్లుగా ఢిల్లీ ప్రభుత్వం ఎన్నో గొప్ప పనులు చేసిందని, ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర గణనీయమైనదని చెప్పారు. ఉద్యోగుల అంకితభావం, కఠోర శ్రమతో ఢిల్లీని డ్రీమ్ సిటీగా చేయగలిగామని ప్రశంసించారు.
కాగా, ఆప్ ప్రభుత్వం నవంబర్ 1న మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసీడీ)లో పనిచేసే 5000 మంది పారిశుధ్య కాంట్రాక్టు ఉద్యోగులను పెర్మనెంట్ చేశారు. ఇంతవరకూ 6,494 పారిశుధ్య కార్మికుల ఉద్యోగాలను పెర్మనెంట్ చేశామని, ప్రభుత్వ నిర్ణయంతో వేలాది కుటుంబాల్లో ముందే దీపావళి వచ్చిందని కేజ్రీవాల్ ఇటీవల ప్రకటించారు.

## చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటేయండి




తెలంగాణ వీణ, హైదరాబాద్ : జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గంలో దాదాపు అన్ని స్థానిక సంస్థలన్నింటిలో బీఆర్ఎస్ విజయం సాధించిందంటే ఇక్కడి ప్రజానీకానికి కేసీఆర్ మీద ఏ స్థాయిలో అభిమానం ఉందో అర్థం చేసు కోవచ్చని స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. దేవరకద్రలో 30 చెక్ డ్యామ్ లు నిర్మించి ఎక్కడి నీటిని అక్కడే ఒడిసి పట్టి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్నామని చెప్పారు. దేవరకద్ర ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.
కరివెన కురుమూర్తి రాయ లిఫ్ట్ ను నిర్మించి జిల్లాలోని ప్రతి ఎకరానికి నీరందించే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. నియోజక వర్గంలో రెండు మున్సిపాలిటీలకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయి.
నియోజకవర్గంలో రూ. 500 కోట్ల పెట్టబడితో కోజెంట్ పరిశ్రమ తన ఉత్పత్తులను మరింత విస్తరించింది. గత మ్యానిఫెస్టోలోని అంశాలన్నింటిని 95 శాతం పూర్తి చేశాం. ప్రస్తుత మ్యానిఫెస్టోను ప్రతి పక్షాల మ్యానిఫెస్టోతో పోల్చుకుని ప్రజలు ఏది ఉత్తమైందో నిర్ణయించుకోవాలన్నారు. చేసిన అభివృద్ధిని భారీ మెజార్టీతో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

## గెలిపిస్తేనే వస్తా.. లేదంటే రాను



తెలంగాణ వీణ , హైదరాబాద్ : ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తేనే మళ్లీ వేములవాడ వస్తానని, లేదంటే రానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. గెలిపిస్తే నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని చెప్పారు. సోమవారం వేములవాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాండిడేట్ లక్ష్మీనరసింహారావు తరపున కేటీఆర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'కేసీఆర్ ఎంత ఉంటడు గింతంత ఉంటడు, ఆయనను కొట్టడానికి ఎక్కడెక్కడి నుంచో వస్తున్నారు. సింహం సింగిల్‌గానే వస్తుంది. పందులే గుంపులుగా వస్తాయి. గిట్ల అన్నందుకు కేసు పెడితే బోయినపల్లి వినోద్ కుమార్‌పై పెట్టండి. ఇప్పుడు జరుగుతున్న పోరాటం వ్యక్తుల మధ్య కాదు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే.
కర్ణాటక డిప్యూ టీ సీఎం డీకే శివకుమార్ మన నెత్తిన పాలుపోసి పోయిండు. అక్కడ 5 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పినందుకు ఇక్కడి కాంగ్రెసోళ్లు అతన్ని మళ్లీ ప్రచారానికి పిలవట్లేదు. రాహుల్ గాంధీ ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నా. అవును ఈ ఎన్నికలు ఢిల్లీ దొరలకు, తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధమే. డిసెంబర్3న చూద్దాం ఎవరు గెలుస్తరో. ఢిల్లీ, గుజరాత్ నుంచి వచ్చిన వాళ్లతో ఏమీ కాదు. తెలంగాణ భవిష్యత్ ఇక్కడి గల్లీలోనే డిసైడ్ కావాలె. కేసీఆర్ అంటే తెలంగాణ భరోసా. సెంటిమెంట్‌లకు ఆయింట్ మెంట్‌లకు లొంగవద్దు. రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలిదేవత అన్నాడు' అని కేటీఆర్ గుర్తు చేశారు.

## కాంగ్రెస్ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు



తెలంగాణ వీణ, హైదరాబాద్ : చిన్నశంకరంపేట ప్రజల కష్టాలు తీరా లంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని పార్టీ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు కోరారు. ఆదివారం చిన్నశంకరంపేట మండలం ఖాజాపూ ర్, కుమ్మరిపల్లి, రామాయపల్లి, శాలిపేట, చెన్నాయిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ సర్కార్‌కు బుద్ధిచెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకు లు శ్రీమన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, గంగా నరేందర్, రంగారావు, యాదవరావు, భిక్షపతి, అంబాదాస్, సిద్దిరాములు పాల్గొన్నారు.

## జనసేనేమో బీజేపీవైపు..
# తెలుగుదేశం ఏమో కాంగ్రెస్ వైపు!





తెలంగాణ వీణ , హైదరాబాద్ : ఇంతకాలం విలువలు లేని రాజకీయాలు చూశాం. అనైతిక రాజకీయాలు చూశాం. కంత్రీ రాజకీయాలను కూడా చూశాం. ఇప్పుడు కొత్తగా కల్తీ రాజకీయాలు తెలుగు రాష్ట్రాలలో కనిపిస్తున్నాయి. తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంలో ఇది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రత్యేకించి తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ప్రత్యక్షంగాను, కాంగ్రెస్ పార్టీ పరోక్షంగానూ ఈ రాజకీయాలు చేస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతుంది. ఈ తరహా పాలిటిక్స్ నడపడంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయనిపిస్తుంది. ఎన్డీఏలో బీజేపీతో పాటు జనసేన భాగస్వామి పార్టీ. ఆ ప్రకారం ఆయా రాష్ట్రాలలో ఈ రెండు పార్టీలు కలిసి పనిచేయాలి. కాని ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి జనసేన విడాకులు ఇవ్వకుండానే, తెలుగుదేశంతో సంబంధం పెట్టేసుకుంది. దానిని అధికారికం కూడా చేసింది. అయినా బీజేపీ ఏమీ ఫీల్ కాలేదు.
తన పార్టనర్ వేరేవారితో వెళ్లిపోవడం ఏమిటని బీజేపీ కనీసం ప్రశ్నించలేదు. మరోవైపు తెలంగాణలో మాత్రం జనసేనతో బీజేపీ పొత్తు పెట్టుకుని కొన్ని సీట్ల కేటాయింపు కూడా చేసుకుంది. ఇక్కడ తెలుగు దేశం పార్టీని జనసేన కూడా వదలివేసింది. తెలుగుదేశం పార్టీ పోటీలో లేకుండా చేతులెత్తేసినట్లు ప్రకటించింది. ఇది కాంగ్రెస్ పార్టీకి సాయం చేయడానికే అన్నది బహిరంగ రహస్యం. ఆ విషయాన్ని టీటీడీపీ అద్యక్షుడుగా ఉండి రాజీనామా చేసిన కాసాని జ్ఞానేశ్వర్ చెప్పేశారు కూడా. అంటే తెలంగాణలో జనసేనేమో బీజేపీవైపు, తెలుగుదేశం ఏమో కాంగ్రెస్ వైపు పనిచేస్తాయన్నమాట. మళ్లీ ఏపీకి వెళ్లేసరికి బీజేపీని వదలి ఈ రెండు పార్టీలు సంపారం చేస్తాయట. కాంగ్రెస్ నేతలు కొందరు బహిరంగంగానే అవినీతి అభియోగాలకు గురైన చంద్రబాబుకు మద్దతు ఇచ్చారు. ఈ మొత్తం వ్యవహారాలు చూస్తే ఇవన్ని కల్తీ రాజకీయాలుగా కనిపించవా?కాలం మారింది.
సిద్ధాంతంతో పనిలేదు. విధానాలతో అవసరం లేదు. రాజకీయ అవసరాల ప్రాతిపదికన ఈ పార్టీలు చేస్తున్న విన్యాసాలు ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నాయన్నది మనం ఆలోచించడం అనవసరం. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు ఈ తరుణంలో హైదరాబాదులో కూర్చుని రాజకీయ చర్చలు జరుపుకోవడం మరో హైలైట్. రెండువేర్వేరు పార్టీలకు మద్దతు ఇస్తూ హాపీగా గంటల తరబడి మాట్లాడుకున్నా అటు బీజేపీ అభ్యంతరం చెప్పలేదు. కాంగ్రెస్ పార్టీ తనకు పోయిందేముందిలే అని చూస్తూ ఉండిపోయింది. ఎందుకంటే చంద్రబాబు అధికారికంగా కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించలేదు. కాని ఆయన మనసులో మాట టీడీపీ క్యాడర్‌కు, ప్రత్యేకించి తెలంగాణలో టీడీపీకి మద్దతు ఇచ్చే కమ్మ సామాజికవర్గానికి తెలిసేలా చేయగలిగారు. బీజేపీ నేత ఈటెల రాజేందర్ వంటివారు టీడీపీ వైఖరిని తప్పు పట్టారు కాని, చంద్రబాబుతో స్నేహం ఏమిటని పవన్ కళ్యాణ్‌ను అడగలేకపోయారు.
ఈ విషయంలో చంద్రబాబు, పవన్‌ల కన్నా వైఎస్సార్‌టీపీ నేత షర్మిల బెటర్ అని చెప్పాలి. మంచో, చెడో, తాను పోటీ నుంచి తప్పుకున్నానని, కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నానని, తనను క్షమించాలని నిజాయితీగా ప్రకటన చేశారు. చంద్రబాబు, పవన్‌లు మాత్రం అలా చేయకుండా కల్తీ రాజకీయాలు చేస్తూ కలిసి, మెలిసి నడుస్తున్నారు. ఏపీ హైకోర్టువారు ఉదారంగా ఇచ్చిన కండిషనల్ బెయిల్ ఈ రకంగా రాజకీయాలకు చంద్రబాబు వాడుకోగలుగుతున్నారు. ఇకపై అవినీతి కేసులలో చిక్కుకున్నవారికి ఇది ఒక ప్రిసిడెన్స్ అయ్యే అవకాశం ఉంది. చంద్రబాబు జైలులో ఉన్నా, బయట ఉన్నా తన పరపతిని , తన మానిప్యులేటివ్ స్కిల్స్‌ను బాగానే ప్రయోగించగలరని మరోసారి తేలింది. చంద్రబాబు జైలులో ఉండగా ఆయన ఆరోగ్యంపై టీడీపీ మీడియా అయిన ఈనాడు, ఆంధ్రజ్యోతి ,టివి 5 వంటివాటిలో ప్రచారం అయిన తీరు చూస్తే ఆయనకు ఏమో అయిపోతుందేమోనన్న భయం కలిగేది.
ఆయనకు ఉన్న హోదా రీత్యా పలు సదుపాయాలు మొదటే కల్పించారు. తదుపరి ఎసి ఇచ్చారు. అయినా జైలు అధికారులపై, వైసిపి ప్రభుత్వంపై నిత్యం ఆరోపణలు చేసేవారు. చంద్రబాబు కుటుంబ సభ్యులు కూడా ఆయన ఆరోగ్యంపై అపోహలు సృష్టించే యత్నం చేశారు. హైకోర్టువారు ఈ నేపథ్యంలో మెడికల్ బోర్డుకు కూడా రిఫర్ చేయకుండానే మానవత్వంతో బెయిల్ ఇచ్చారు. ఆ క్రమంలోనే ఆయన సాక్షులను ప్రభావితం చేయవద్దని అన్నారు కాని, అలా చేయ కుండా ఉండడానికి ఏర్పాటు లేకుండా ఆదేశాలు ఇవ్వడం కాస్త ఆశ్చ ర్యమే. బెయిల్ లభించాక జైలు నుంచి బయటకు వచ్చిన చంద్రబాబును చూసి అంతా ఆశ్చర్యపోయారు. ఆయన నిగనిగలాడుతూ ఉండడమే కాకుండా చక్కగా నడుస్తూ ఎలాంటి సమస్య లేకుండా కా రులో కూర్చుని పద్నాలుగు గంటలు జనం మధ్యలో ప్రయాణించారు.
అంటే ఆ రకంగా చంద్రబాబును వైసిపి ప్రభుత్వం అనండి..జైలు అధికారులు అనండి..అంత బాగా చూసుకున్నారని అర్థం అయింది. ఈ సంగతి పక్కనబెడితే చంద్రబాబు ఈ అవకాశాన్ని తన రాజకీయాల కోసం బాగానే వాడుకోగలుగుతున్నారనుకోవాలి. పవన్ కళ్యాణ్ తో గంటల తరబడి భేటీ అయి ఏపీ, తెలంగాణ రాజకీయాలు చర్చించారు. తెలంగాణలో కాంగ్రెస్ కు పరోక్ష మద్దతు ఇస్తున్న చంద్రబాబు ఏపీలో మాత్రం బీజేపీ పొత్తు కోరుకుంటున్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ తో పాటు ఏపీ బీజేపీ అద్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కూడా సహాయం చేస్తున్నారన్న అభిప్రాయం కలుగుతోంది.

## గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూశారు




తెలంగాణ వీణ , హైదరాబాద్ : గిరిజనులను కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓటు బ్యాంకుగానే చూశారు తప్ప, వారి సమస్యల పరిష్కారానికి ఏనాడు కృషి చేయలేదని, సంక్షేమ పథకాలు అమలు చేయలేదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం గిరిజనులు, లంబాడీల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. సమావేశానికి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లంబాడీలను కాంగ్రెస్, బీజేపీలు ఏనాడు పట్టించుకోలేదని, సీఎం కేసీఆర్ గిరిజనుల సంక్షేమం, తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేశారని అన్నారు. కేసీఆర్ సీఎంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దారన్నా రు. గతంలో వార్డు సభ్యులుగా ఉండే గిరిజనులు సర్పంచ్‌లుగా ఎదిగేందుకు కృషి చేశారని అన్నారు. నియోజకవర్గంలోని తండాల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేశారని, తండాల నుంచి మండల కేంద్రాలకు బీటీ రోడ్లు వేసేందుకు నిధులు వచ్చాయని, టెండర్లు పూర్తి కాగానే రోడ్లు వేస్తారని సత్యవతి వివరించారు. కాగా, దివంగత సీఎం ఎన్టీఆర్ గిరిజనులకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, సీఎం కేసీఆర్ వాటిని పది శాతానికి పెంచి అన్ని రంగాల్లో ఎదిగేందుకు తోడ్పడ్డారని కొనియాడారు. నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న సునీతారెడ్డిని గెలిపించాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. సునీతారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ మూడో సారి సీఎం కావాలని ఆకాక్షిస్తూ, సీఎం సీఎంగా ప్రమా ణ స్వీకారం చేసే వరకు తన కాళ్లకు చెప్పులు ధరించకుండా తిరుగుతున్న మంత్రి సత్యవతి రాథోడ్ గొప్ప నాయకురాలని కొనియాడారు. సమావేశంలో ఎమ్మె ల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర అసంఘటిత కార్మిక బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, కౌడిపల్లి ఎంపీపీ, జెడ్పీటీసీలు బబియానాయక్, కవిత, రాజునాయక్‌లతోపాటు గిరిజన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సంధ్యారాణి, లలిత, రాజేంద ర్, రమేశ్ నాయక్, అమర్‌సింగ్, రవినాయక్, ఉమ్లా, సామ్యా, నర్సింగ్‌నాయక్, నర్సింగ్ పాల్గొ న్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డితో పాటు గిరిజన నాయకులు మంత్రిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## యువకుడి హల్‌చల్..
## హోర్డింగ్‌పైకి ఎక్కి హంగామా..!

తెలంగాణ వీణ , హైదరాబాద్ : జీవితంలో అవసరాల కోసం ఒకరికొకరు నగదు ఇచ్చిపుచ్చుకోవడం సర్వ సాధారణమే. ఇలా తీసుకున్న డబ్బును ఎవరైనా మొండిగా తిరిగి వ్వకపోతే గట్టిగా నిలదీసి రాబట్టుకుంటాం. రావాల్సిన సొమ్ము పెద్ద మొత్తమైతే నలుగురిలో పంచాయితీ పెట్టి మరీ వసూలు చేసుకుంటాం. చిన్న మొత్తమైతే వాడి విజ్ఞతకే వదిలేసి దూరం పెడుతాం. కానీ నిజామాబాద్‌కు చెందిన ఓ యువకుడు మాత్రం వీటన్నింటికి భిన్నంగా తన డబ్బును రాబట్టుకునే ప్రయత్నం చేశాడు.
నిజామాబాద్ త్రీ టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. స్థానికంగా ఉండే రవీందర్ అనే వ్యక్తి పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఉన్నట్టుండి ఆదివారం ఉదయం అతను నగరంలోని ఓ సర్కిల్‌లో ఉన్న హోర్డింగ్‌పైకి ఎక్కాడు. స్థానికులు గమనించి కిందకి దిగమన్నా దిగకుండా దానిపైనే పడుకున్నాడు.
సమాచారం అందుకున్న నగర సీఐ తన సిబ్బందితో కలిసి ఘటనా ప్రాంతానికి చేరుకుని రవీందర్‌ను కిందకు దించాడు. అనంతరం హోర్డింగ్ ఎందుకు ఎక్కావని రవీందర్‌ను ప్రశ్నించగా.. తన దగ్గర ఒక వ్యక్తి రూ.1000 అప్పుగా తీసుకున్నాడని, తిరిగి ఇవ్వమని అడిగితే ఇవ్వడంలేదని, అందుకే ఈ పనిచేశానని చెప్పాడు.
రవీందర్ చెప్పిన సమాధానం విని పోలీసులు విస్తుపోయారు. కేవలం వెయ్యి రూపాయల కోసం ఇంత హల్‌చల్ చేశావా..? అంటూ అతన్ని స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. కాగా, సదరు యువకుడు మద్యానికి బానిస అయ్యాడని, గతంలో కూడా ఒకసారి ఇలాగే హోర్డింగ్ ఎక్కి హల్‌చల్ చేశాడని స్థానికులు చెబుతున్నారు.



# బీజేపీ మానిఫెస్టో రెడీ!




తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో బీజేపీ స్పీడ్ పెంచింది. కీలక నేతలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. మరోవైపు.. ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన తుది దశకు చేరుకున్నట్టు తెలుస్తోంది. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో నవంబర్ 12 లేదా 13వ తేదన విడుదలయ్యే అవకాశం ఉంది.
బీజేపీ మేనిఫెస్టోలో కీలక అంశాలను చేర్చినట్టు సమాచారం. ముఖ్యంగా తెలంగాణలో పలు నగారాలకు పాత పేర్లు పెట్టాలని మేనిఫెస్టోలో పొందుపరచినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ పేరును భాగ్యనగర్‌గా, నిజామాబాద్ పేరును ఇందూర్‌గా, వికారాబాద్‌ను గంగవరంగా, కరీంనగర్‌ను కరీనగర్‌గా, మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా, ఆదిలాబాద్‌ను ఏదులాపురంగా, మహబూబాబాద్‌ను మానుకోటగా పేర్లు మారుస్తూ మేనిఫెస్టోలో చేర్చినట్టు సమాచారం. మరోవైపు.. నేడు బీజేపీ అభ్యర్థులకు సంబంధించి నాలుగో జాబితా విడుదల కానుంది. 23 మంది అభ్యర్థులతో తుది జాబితాలను బీజేపీ విడుదల చేసే అవకాశం ఉంది. బీజేపీ-జనసేన పొత్తులో భాగంగా ఎనిమిది సీట్లను జనసేనకు వదిలేయనున్నారు. ఇక, జనసేనకు వదిలేసిన స్థానాల్లో బీజేపీ కేడర్ నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బీజేపీ నేత దిలీపా చారి నాగర్ కర్నూల్ సీటుపై ఒత్తిడి పెంచినట్టు సమాచారం. అటు, శేరిలింగంపల్లి సీటుపై కూడా ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే, పొత్తు కుదిరినప్పటికీ జనసేనతో పనిచేయలేమని బీజేపీ కేడర్ సీరియస్‌గా చెబుతున్నారు.

## కొనసాగుతున్న ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్

**ఎఫ్ ఎల్ సి ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**



తెలంగాణ వీణ ,ఏపీ బ్యూరో నవంబర్ 6: ఈనెల 16 నుంచి ప్రారంభించిన ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుగుచున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో వివిప్యాట్స్ గోడౌన్ లో నిర్వహిస్తున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికను అలాగే సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది హాజరుపట్టికను కూడా పరిశీలించారు.అలాగే గోడౌన్ పరిసరాలు పరిశుభ్రతతో ఉండాలని ఎన్నికలు సెక్షన్ సిబ్బందిని ఆదేశించారు. ఈ ప్రక్రియ నవంబర్ 10 వ తేదీ వరకు నిరంతరాయంగా జరుగుతుందన్నారు.

## సహకార సంస్థల ఆర్థిక బలోపేతానికి కృషి.

తెలంగాణ వీణ,ఏపీ బ్యూరో, ఏలూరు,నవంబర్ 6: కేంద్ర సహకార శాఖ ఆదేశాలకు అనుగుణంగా సహకార సంస్థల ఆర్థిక బలోపేతానికి సభ్యులు భాగస్వామ్యాన్ని పెంచడానికి రాష్ట్రస్థాయిలో, అదే విధంగా జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటులో భాగంగా స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ ఏలూరు జిల్లా సందర్శనలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహించే అవగాహన సదస్సులు గురించి వివరించారు. వీటిని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసినదిగా ఆయన జిల్లా కలెక్టర్ వారిని కోరారు. సహకార సంస్థల ఆర్థిక బలోపేతానికి సభ్యులు భాగస్వామ్యాన్ని పెంచడానికి జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని ఆ మేరకు జిల్లా సహకార అధికారి ఏలూరు వారికి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తగు ఆదేశాలు ఇచ్చారు.




## జగనన్న చెబుదాం స్పందనలో

# 253 అర్జీలు స్వీకరణ





తెలంగాణ వీణ,ఏపీ బ్యూరో : ఏలూరు, నవంబర్, 6: జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలోఅందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి చెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకుచెబుదాం స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి డిఆర్ఓ యం. వెంకటేశ్వర్లు, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయశాఖ జెడి రామకృష్ణ, డిప్యూటీ కలెక్టర్ భాను శ్రీ లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను సావదానంగా విని అర్జీలను సత్వరం పరిష్కరిం చవలసిందిగా ఆయాశాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలసంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలురెవిన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు, పేదలందరికి ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, భూ వివాదాలు తదితర సంబంధించిన మొత్తం 253అర్జీలు వచ్చాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజలసమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఒకే అంశంపై మళ్లీ మళ్లీ అర్జీలు నమోదు కాకుండా అధికారులు దృష్టిపెట్టి వినతులను క్షుణంగా పరిశీలించి న్యాయమైన పరిష్కారం ఇవ్వాలన్నారు.

**స్పందనలో అందిన అర్జీలలో కొన్ని.....**

తాడివాయి గ్రామానికి చెందిన శ్యామల నా కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేస్తామని గ్రామస్థులు బెదిరిస్తున్నారని తమకు న్యాయం చేయాలని అర్జీ అందజేశారు. ద్వారకాతిరుమల మండల జి. కొత్తపల్లికి చెందిన నాగసత్యవతి తమ భూమిని ఆక్రమించుకున్నవారిని తొలగించి తమకు న్యాయం చేయుమని అర్జీని అందజేశారు. కొమ్ముగూడెం కు చెందిన సతీష్ కుమార్ గ్రామ సర్వేనెంబరులోవున్న తమ భూమిని అప్పగించమని కోరుతూ అర్జీని అందజేశారు. సరిపల్లి గ్రామానికి చెందిన పోశయ్య పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన తమ ఇంటిని వేరేవారికి కేటాయించారని విచారణచేసి తమకు న్యాయం చేయుమని అర్జీ అందజేశారు. తూర్పురేగులగుంట గ్రామానికి చెందిన దుర్గమ్మ తమకు ఇచ్చిన సెటిల్మెంట్ పట్టాభూమి వేరే వ్యక్తిపేరుమీద ఆన్ లైన్ అయిందని దీనిని తొలగించి నాపేరున ఉండేలాగా న్యాయం చేయుమని అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. నాణ్యతతో స్పందన జిల్లాలో జగనన్నకు చెబుదాం...స్పందనలో ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో నూతనంగా ఏర్పడిన వైఎస్ఆర్ కాలనీకి సంబంధించి విద్యుత్ సమస్యపై కాలనీవాసులు జగనన్నకు చెబుదాం స్పందనలో అర్జీ చేసుకోగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈమేరకు విద్యుత్ అధికారులు 24 గంటల్లో విద్యుత్ సమస్యకు సంబంధించిన అర్జీని యుద్ధప్రాతిపధికన పరిష్కరించి వైఎస్ఆర్ కాలనీకి విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి తడికలపూడి వైఎస్ఆర్ కాలనీ వాసులు ఆనందంతో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణిని కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమయంలో జెసి లావణ్యవేణి అధికారులతో మాట్లాడుతు ప్రజల అర్జీలకు స్పందించి సకాలంలో పరిష్కారం చూపితే వారీ చూపించే అభిమానానికి ఈ ఇదొక తార్కాణమని పేర్కొన్నారు.ఇటువంటి పరిష్కారాలు మరిన్ని చూపి ప్రజల మన్నలు పొందాలని అధికారులకు జెసి సూచించారు.ఈ సందర్భంగా ఏపిఈపిడీసిఎల్ ఎస్ఈ సాల్మనరాజు ,వారీ సిబ్బందిని జెసి లావణ్య వేణి అభినందించారు.ఈ సందర్భంగా కాలనీ వాసి నాగవరలక్ష్మీ మాట్లాడుతూ మా కాలనీకి విద్యుత్ సదుపాయం లేక చీకట్లో పాములు, తేళ్లుతోటి , విషసర్పాలతో చాలా భయంతో కూడిన జీవనం గడిపామని చెప్పారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంతెలుసుకొని అర్జీద్వారా మా విద్యుత్ సమస్యను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి మా కాలనీకి విద్యుత్ సదుపాయం ఏర్పాటుచేసి మా కాలనీకి వెలుగును నింపారని జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం మాకు ఎంతోమేలు చేకూర్చిందని అనడంలో ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ , జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్య సురక్ష లను విజయవంతం చేయాలి

**జనవరి 1 నుంచి క్రమం తప్పకుండా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు: జగనన్న ఆరోగ్య సురక్ష సమీక్ష కార్యక్రమంలో సీఎం**

**అర్బన్ లో 91 శాతం, రూరల్ లో 94శాతం ఆరోగ్య సురక్ష స్క్రీనింగ్ పూర్తి**

**85వేల మందిని తదుపరి చికిత్స కోసం చర్యలు..**

**డిసెంబర్ నెలాఖరుకి చికిత్స కూడా పూర్తైలా ప్రణాళిక.. పేషేంట్ ప్రయాణ ఖర్చుకు రూ.500లు**

**ప్రివెంటివ్ కేర్‌లో జగనన్న సురక్ష, విలేజ్ క్లినిక్, ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్ట్‌లు అత్యంత కీలకం**



తెలంగాణ వీణ,ఏపీ బ్యూరో : నవంబర్ 6: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాల కలెక్టర్లతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్హించ◌ారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టీ కృష్ణబాబు, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ ఎం గిరిజాశంకర్, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ( కోవిడ్ –19) కార్యదర్శి డాక్టర్ మంజుల, ఆరోగ్యశ్రీ సీఈఓ ఎం ఎన్ హరీందిర ప్రసాద్, ఏపీ ఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్ రెడ్డి, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై ఈ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశామని సీఎం జగన్ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష చాలా ముఖ్యమైనదని, వైద్య శిబిరాల నిర్వహణ దాదాపు చివరి దశకు వచ్చిందని, 10,032 గ్రామ సచివాలయాల్లో దాదాపు 98శాతం, వార్డు సచివాలయాల్లో 77శాతం శిబిరాల నిర్వహణ పూర్తయ్యిందని పేర్కొన్నారు. శిబిరాల్లో గుర్తించిన పేషెంట్లకు చూయూత నివ్వడం చాలా ముఖ్యమని, జగనన్న ఆరోగ్య సురక్ష కింద నిర్వహించిన శిబిరాలు సాధారణ వైద్య శిబిరాలు కావని, శిబిరాలు నిర్వహణ పూర్తయ్యాక అసలు పని మొదలవుతుందని, శిబిరాల్లో గుర్తించిన పేషెంట్లకు పూర్తి స్థాయిలో చేయూత నివ్వడం అన్నది అత్యంత ముఖ్యమైనదని, కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి నయం అయ్యేంతవరకూ మనం చేదోడుగా నిలుస్తామని సీఎం అన్నారు. మొదటగా ప్రతి ఇంటికీ వెళ్లి, జల్లెడపడుతూ, అందరికీ పరీక్షలు నిర్వహించామని, ఆ పేషెంట్లను శిబిరానికి తీసుకురావడం, పరీక్షలు నిర్వహించడం, అక్కడ మందులు ఇవ్వడం జరుగుతోందని, అర్బన్ ఏరియాల్లో 91 శాతం, రూరల్ ఏరియాల్లో 94శాతం స్క్రీనింగ్ పూర్తయ్యిందని, 1.44 కోట్ల కుటుంబాల్లోని వారికి ఇప్పటికే స్క్రీనింగ్ పూర్తిచేసి, 6.4 కోట్ల ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారని సీఎం వివరించారు. ఇప్పుడు మనం జనగనన్న సురక్ష కార్యక్రమం చివరిదశలో ఉన్నామని, ఇప్పటికే దీనికి సంబంధించిన ఒక యాప్‌ను మనం వాడుతున్నామని, క్యాంపులకు వచ్చే ప్రతి ఒక్కరి వివరాలు తీసుకుంటున్నామని, వారి ఆరోగ్య పరిస్థితులను యాప్ ద్వారా నమోదు చేస్తున్నామని, ఈ సమాచారం ఆధారంగా తదుపరి చికిత్సలు ఎక్కడ చేయించాలన్న దానిపై మన దగ్గర డేటా ఉందని చెప్పారు.

85వేల మందిని తదుపరి చికిత్స కోసం చర్యలు తీసుకుంటున్నాము

జగనన్న సురక్ష క్యాంపుల్లో నవంబర్ 5 నాటికి 85వేల మంది పేషెంట్లను తదుపరి చికిత్సలకోసం నెట్‌వర్క్ ఆస్పత్రి లేదా టీచింగ్ ఆస్పత్రులకు రిఫర్ చేశారని, వీరికి చేయూత నివ్వడం ఒక కార్యక్రమమని అధికారులకు సీఎం సూచించారు. మొబైల్ యాప్ ద్వారా ట్రాక్‌చేసి, వారిని ఆయా ఆస్పత్రులకు మ్యాప్ చేయాలని, ఆతర్వాత విలేజ్ క్లినిక్‌కు, ఫ్యామిలీ డాక్టర్‌కు, గ్రామ సచివాలయంలోని వైద్య ఆరోగ్య సిబ్బందితో అనుసంధానం చేయించాలని, వారి ద్వారా వీరికి నయం అయ్యేంతవరకూ తగిన విధంగా చర్యలు తీసుకోవాలని,

**13,850 కేసులను ఇప్పటివరకూ చేయూత నిచ్చి వారిని తదుపరి చికిత్సలకోసం ఆస్పత్రులకు పంపించడం జరిగిందని తెలిపారు.**

**పేషేంట్ ప్రయాణ ఖర్చుకు రూ.500లు: సీఎం**

మిగిలిన వారిని కూడా ఆస్పత్రులకు పంపించి వారికి మంచి చికిత్స అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని, వారికి కావాల్సిన మందులు ఇచ్చి, వారికి నయం అయ్యేంత వరకూ కూడా తగిన విధంగా చేయూత నివ్వాలని, మిగిలిన ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహించి గుర్తించిన మొత్తం రిఫరెల్ కేసులన్నింటికీ కూడా తదుపరి చికిత్సలు అందించే కార్యక్రమం డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని సీఎం అధికారులకు ఆదేశించారు. వీరు చికిత్సలు చేయించుకున్న తర్వాత ఇంటికి వచ్చాక వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వారికి కావాల్సిన మందులు అందించడంతోపాటు, వారు వేసుకునేలా తగిన విధంగా చేయూత నివ్వాలని సూచించారు. రిఫరల్ ఆస్పత్రులకు వెళ్లేందుకు ఈ పేషెంట్లకు రూ.500లు ప్రయాణ ఖర్చులు కూడా ఇవ్వాలని, ఒకవేళ ఆరోగ్య శ్రీ ప్రొసీజర్‌లో కవర్ కాని కేసులు అక్కడక్కడా ఉండొచ్చని, ఫ్యామిలీ డాక్టర్ రిఫరెన్స్ ద్వారా జిల్లా ఆస్పత్రికి, బోధనాసుపత్రులకు పంపించి ఉచితంగా వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. అలాంటి రోగాలకు కూడా ఆరోగ్య శ్రీకింద ఉచితంగా చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జనవరి 1 నుంచి క్రమం తప్పకుండా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తారని, ప్రతి నెలా మండలంలో నాలుగు క్యాంపులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక చేస్తున్నామని, ఆరోగ్య శ్రీ కింద నమోదుకాని రోగాలు ఏమైనా కనిపించినా, ప్రత్యేక కేసుల కింద పరిగణించి వారికి ఉచితంగా ఆరోగ్య శ్రీ కింద చికిత్సలు అందిస్తామని, ఈ పేషెంట్లను గుర్తించి, వారికి చికిత్సలు అందించే బాధ్యతను మనమే తీసుకోవాలని ఆధికారులకు సీఎం సూచించారు. ఆరోగ్య శ్రీ కింద చికిత్సలు చేయించుకున్న పేషెంట్లపై దృష్టిపెట్టడం అన్నది మరొక విషయమని, చికిత్సలు చేయించుకున్న తర్వాత వీరికి అందిన వైద్యంపై పూర్తి వివరాలు కనుక్కోవాలని, ఎలాంటి లంచాలకు తావులేకుండా ఉచితంగా వైద్యం అందిందా? లేదా? అన్నది తెలుసుకోవాలని, వారు మందులు తీసుకుంటున్నారా? లేదా? అన్నదానిపై పరిశీలన చేయాలని, ఆరోగ్య శ్రీ సేవలందుకున్న రోగులకు ఏడాదిపాటు ఉచితంగా మందులు అందిస్తున్నారని సీఎం తెలిపారు. క్రమం తప్పకుండా తిరిగి వీళ్లు ఆస్పత్రులకు వెళ్లి మందులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని, పేషెంట్లకు తెలియక, సరైన అవగాహన లేక తదితర కారణాల వల్ల చికిత్సలు చేయించుకున్న రోగులు తిరిగి ఆస్పత్రులకు వెళ్లి మందులు తీసుకోని సందర్భాలు చూస్తున్నామని, ఇలాంటి పరిస్థితులు ఇకపై ఉండకూడదని, నిర్ణీత సమయానికి పేషెంట్లు వెళ్లి మందులు తీసుకునేలా చూడాలని, ఈమేరకు యాప్‌లో తగిన విధంగా ఫీచర్లు తీసుకురావడం జరిగిందని, పేషెంట్లు నిర్ణీత కాలానికి ఆస్పత్రులకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత విలేజ్ క్లినిక్స్‌కు, ఫ్యామిలీ డాక్టర్‌కు ఉందని, జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల కింద గుర్తించిన పేషెంట్లకు నాణ్యమైన సేవలు అందించడం అన్నది అత్యంత ముఖ్యమైన విషయమని తెలిపారు.

డిసెంబర్ నెలాఖరికి అందరికి ఆరోగ్యం

ఈ క్యాంపులు ద్వారా ఇప్పటివరకు 8.7 లక్షల మందికి కంటి పరీక్షలు చేయించుకున్నారని, 5.22 లక్షల మందికి కంటి అద్దాలు ఇవ్వాలని డాక్టర్లు చెప్పారని, వీరికి వెంటనే కంటి అద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అలాగే 73 వేలమందికి పైగా కంటి సర్జరీలు చేయాలని నిర్ణయం తీసుకున్నారని, వీరికి కూడా వెంటనే సర్జరీలు చేయించేలా చూడాలని,

డిసెంబర్ నెలాఖరు నాటికి ఈ కార్యక్రమాలన్నీకూడా పూర్తికావాలని సీఎం ఆదేశించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్ ఉన్నట్టుగా గుర్తించిన వారికి తదుపరి నిర్ధారణ పరీక్షలు చేయించాలని, అందులోకూడా నిర్ధారణ అయిన తర్వాత వారి ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని, ప్రివెంటివ్ కేర్‌లో ఇది కీలక అంశమని, వీరికి చేయూత నందించాలని తెలిపారు. అలాగే 9,969 మందికి లెప్రసీ అనుమానాస్పద కేసులు ఉన్నాయని, వీరికి వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, అలాగే 442 మందికి టీబీ ఉన్నట్టుగా నిర్ధారణ అయ్యిందని, 1239 మంది చిన్నారులు 4–D సమస్యలతో బాధపడుతున్నట్టుగా తేలిందని, వీరికి అవసరమైన చికిత్సలు అందించడంపై దృష్టిపెట్టాలని,కాక్లియర్ ఇంప్లాంట్ లాంటి చికిత్సలు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా అందించడం వల్ల ఆ పిల్లలు ఈ సమస్యలనుంచి బయటపడతారని సూచించారు.

ఇప్పటికి బాధపడుతున్నావారి పై మరింత శ్రద్ధ తీసుకోవాలి

ఒక మూడోది ఇప్పటికే తీవ్రరోగాలతో బాధపడుతున్న వారికి తగిన రీతిలో చేయూత నందించాలని, ఈ మందులు ఖరీదైనవి కాబట్టి, వాళ్లు మందులు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారని, అలాంటి వారికి కూడా మందులు అందించాలని, మందులు ఎంత ఖరీదైనా సరే, పేషెంట్లకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం అన్నారు. ఈ మేరకు అధికారులందరికీ కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని చెప్పారు. గ్రామ వార్డు సచివాలయం, విలేజ్ క్లినిక్ ఆధారంగా మ్యాపింగ్ చేసి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆరోగ్య సేవలు మరింత విస్తరించనున్నాయని, 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చురుగ్గా సాగుతోందని, ప్రతి జిల్లాలో కూడా అత్యాధునిక సేవలు అందించే బోధనాసుపత్రి అందుబాటులో ఉంటుందని, ఉన్న మెడికల్ కాలేజీలను కూడా పునరుద్ధరిస్తున్నామని సీఎం అన్నారు.

ఎక్కడ ఖాళీలు ఉన్న వెంటనే భర్తీ చేయాలి

రిక్రూట్‌మెంట్ పాలసీమీద కలెక్టర్లు పూర్తిగా అవగాహన పెంచుకోవాలని, ఎక్కడైనా స్పెషలిస్టులు, డాక్టర్లు, ఇతర సిబ్బంది కొరత లేకుండా సంబంధిత జిల్లాల కలెక్టర్లు చూసుకోవాలని, ఇప్పటికే 53 వేలమందిని ఆరోగ్య రంగంలో ఖాళీలను మనం భర్తీచేశామని, ఎక్కడ ఖాళీలు ఉన్నా, వెంటనే భర్తీచేసేలా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ఆరోగ్య రంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నాం కాబట్టే, మెడికల్ రిక్రూట్ బోర్డును సృష్టించడం జరిగిందని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

**ప్రివెంటివ్ కేర్‌లో జగనన్న సురక్ష, విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లు అత్యంత కీలకం**

పౌష్టికాహారం లోపం, రక్తహీనత సమస్యలను పూర్తిగా నివారించాలని, ఈ సమస్యలతో బాధపడుతున్నవారికి సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం అందుతుందా, వారికి మందులు అందుతున్నాయా అన్న విషయాన్ని విలేజ్ క్లినిక్ ద్వారా పరిశీలన చేయించాలని తెలిపారు. లక్ష్యాలను సాధించడానికి దేశంలో ఏ రాష్ట్రంలోని కలెక్టర్లకు లేని యంత్రాంగం, మన రాష్ట్రంలో కలెక్టర్లకు ఉందని వెల్లడించారు. విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, గ్రామ–వార్డు సచివాలయాల వ్యవస్థ మనకు ఉందని, దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇలాంటి వ్యవస్థలు లేవని ఉద్ఘాటించారు. సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనలో అన్ని రాష్ట్రాలకన్నా ముందు ఉంచేందుకు ఇవి ఉపయోగపడతాయని, కలెక్టర్లకు మంచి అభిరుచి ఉంటే కచ్చితంగా లక్ష్యాలు సాధిస్తామని అన్నారు.

**జనవరి 1 నుంచి క్రమంత తప్పకుండా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు**

జనవరి 1 నుంచి క్రమంత తప్పకుండా ప్రతి వారం కూడా మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించాలని అధికారులను సీఎం ఆదేశించారు. నెలలో నాలుగు క్యాంపులు నిర్వహించాలని, ఐదు నెలల్లో మళ్లీ అదే గ్రామంలో క్యాంపు నిర్వహణ సమయం వస్తుందని, దీనివల్ల సంతృప్త స్థాయిలో సేవలు అందుతాయని, ఆరోగ్య పరంగా ఎవరికి ఏ అవసరం వచ్చినా వారి అవసరాలు తీర్చడం మన బాధ్యతని సూచించారు.

నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకూ ఆరోగ్యశ్రీ పై అవగాహన కార్యక్రమం

అలాగే ఆరోగ్య శ్రీ సేవలు ఎలా పొందాలన్నదానిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకూ ఈ ప్రచారం నిర్వహించాలని, మంచి ఫీచర్లతో ఆరోగ్య శ్రీ కార్డులు ఇవ్వాలని ఇదివరకే ఆదేశాలు ఇచ్చానని అన్నారు. డిసెంబర్ 1 నుంచి ఆరోగ్య శ్రీ కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య శ్రీని ఎలా పొందాలన్నదానిపై దానిపై ప్రతి ఒక్కరికీ తెలియాలని, ప్రతి ఒక్కరి ఫోన్‌లో ఆరోగ్య శ్రీ యాప్ ఉండాలని, దిశ తరహాలోనే ప్రతి ఫోన్లో ఆరోగ్య శ్రీ యాప్ ఉండాలని సూచించారు. ఆరోగ్య శ్రీ చికిత్స కోసం ఎక్కడకు వెళ్లాలన్నదానిపై పూర్తి వివరాలు ఈ యాప్‌లో ఉంటాయని, దీనిపై ఎలాంటి సందేహాలు ఎవ్వరికీ ఉండకూడదని, యాప్‌లోకి వెళ్తే సమీపంలోని ఎంపానెల్ ఆస్పత్రికి మార్గం చూపిస్తుందని, లేకపోతే విలేజ్ క్లినిక్‌ను అడిగినా, అలాగే 104ను అడిగినా తగిన రీతిలో గైడ్ చేస్తారని, ఆరోగ్య శ్రీ సేవలను ఎలా పొందాలన్నదానిపై బుక్‌లెట్స్ కూడా ప్రతి కుటుంబానికీ అందిస్తారని తెలిపారు. 2,295 ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు అందుతున్నాయని, అయినా వైద్యంకోసం ప్రజలు ఎందుకు తమ జేబుల్లోనుంచి డబ్బులు ఖర్చుచేసుకోవాల్సిన అవసరం ఏముంది? అని ప్రశ్నించారు. అలాంటి పరిస్థితులు ఇకపై లేకుండా చూడటం మన అందరి బాధ్యత అని సూచించారు.






# నిజంగా ఇలాంటి పరిస్థితి చాలా భయానకం

### నిజంగా ఇలాంటి పరిస్థితి చాలా భయానకం

తెలంగాణ వీణ , సినిమా : నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కు సంబంధించిన మార్ఫింగ్ వీడియో ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తున్న విషయం తెలిసిందే. వీడియోలో రష్మిక బాగా ఎక్స్‌పోజింగ్ చేసినట్టు కనిపిస్తుంది. ఈ డీప్‌ఫేక్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోపై నెటిజన్లు, రష్మిక అభిమానులే కాదు.. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో వైరలవుతున్న డీప్‌ఫేక్ వీడియోపై రష్మిక స్పందించారు. ఈ ఘటనపై స్పందించాల్సి రావడం నిజంగా ఎంతో బాధ కలిగిస్తోందని అన్నారు.ఈ మేరకు ట్విట్టర్‌లో (ఎక్స్) పోస్టు పెట్టారు. 'సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నా డీప్‌ఫేక్ వీడియో గురించి మాట్లాడాల్సి రావడం చాలా బాధ కలిగిస్తోంది. నిజాయితీగా చెప్పాలంటే ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవడం భయానకంగా అనిపిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయడం కారణంగా ఇలాంటి పరిస్థితి నాకే కాదు.. ప్రతి ఒక్కరికీ పొంచి ఉంది. ఈరోజు ఒక మహిళగా, నటిగా, నాకు రక్షణగా, మద్దతుగా ఉన్న నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, నా శ్రేయోభిలాషులకు నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇలాంటి పరిస్థితే నేను స్కూల్లోనో, కాలేజ్ లోనో చదువుకుంటున్నప్పుడు ఎదురైతే నేను ఏం చేయగలనన్నది ఊహకందని విషయం. అందుకే, ఇలాంటి విషయాలను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉంది.



మరెంతో మంది ఈ డీప్ ఫేక్ వీడియోల బారినపడకుండా రక్షించాలి' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. కొందరు ఆకతాయిలు ఫొటోను మార్ఫింగ్ చేసి ఓ అసభ్యకర వీడియోను సృష్టించారు. వీడియోలో రష్మిక బాగా ఎక్స్‌పోజింగ్ చేసినట్టు కనిపిస్తుంది. వీడియో చూసిన అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. రష్మిక ఏంటి.. ఇలా తయారైంది అంటూ మాట్లాడుకున్నారు. దీనిపై అనుమానం వచ్చిన కొందరు నెటిజన్లు.. అసలు నిజాన్ని బయటపెట్టారు. ఇది ఒరిజినల్ వీడియో జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించినదిగా తేల్చారు. ఆమె వీడియోని ఎవరో రష్మిక ఫేస్ తో అనుమానం రాకుండా మార్ఫింగ్ చేసి రిలీజ్ చేసినట్లు గుర్తించారు. దీంతో ఒరిజినల్ వీడియో, రష్మిక డీప్‌ఫేక్ మార్ఫింగ్ వీడియోను షేర్ చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై బాలీవుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ కూడా స్పందించారు. వీడియోపై సీరియస్ అయ్యారు. వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ వైరల్ వీడియోపై కేంద్ర ఐటీ విభాగం తీవ్రంగా స్పందించింది. ఇలాంటి మార్ఫింగ్ వీడియోల కట్టడి సామాజిక మాధ్యమాలదే బాధ్యత అని స్పష్టం చేసింది.

# కార్తీ 'జపాన్' అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్.!

తెలంగాణ వీణ , సినిమా : తమిళంతో పాటు తెలుగులోను తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకున్న హీరో కార్తీ. ఇతని మూవీలు విడుదల అవుతున్నాయంటే చాలు తమిళ ప్రేక్షకులు కంటే తెలుగు ప్రేక్షకులు ఎక్కువ ఆసక్తితో ఎదురుచూస్తారు. అంతలా తెలుగు ప్రేక్షకులతో కలిసిపోయాడు కార్తీ.తమిళంతో పాటు తెలుగులోను తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకున్న హీరో కార్తీ. ఇతని మూవీలు విడుదల అవుతున్నాయంటే చాలు తమిళ ప్రేక్షకులు కంటే తెలుగు ప్రేక్షకులు ఎక్కువ ఆసక్తితో ఎదురుచూస్తారు. అంతలా తెలుగు ప్రేక్షకులతో కలిసిపోయాడు కార్తీ. ఇక కార్తీ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'జపాన్'. అనూ ఇమ్మాన్యుయేల్ కథనాయికగా నటిస్తోంది.




జాతీయ అవార్డు గ్రహీత రాజమురుగన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్, ట్రైలర్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు.ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ కు సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. జపాన్ అడ్వాన్స్ బుకింగ్స్ ఈరోజు ఉదయం నుంచి స్టార్ట్ అయ్యినట్లు చిత్రబృందం సోషల్ మీడియాలో వెల్లడించింది. ఇక ఈ సినిమా చూసేందుకు ఆడియెన్స్, ఫ్యాన్స్ ఎగబడుతుండగా.. అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలోనే పెద్ద మొత్తంలో కలెక్షన్లు వస్తాయని చిత్రబృందం ధీమాగా ఉంది.

# సమంతకు క్రయోథెరపీ

తెలంగాణ వీణ , సినిమా : ప్రముఖ సినీ నటి సమంత మయోసైటిస్ వ్యాధితో బాధపడుతున్న సంగతి తెలిసిందే. సినిమాలకు ఏడాది పాటు బ్రేక్ ఇచ్చిన సామ్... ప్రస్తుతం అమెరికాలో చికిత్స పొందుతోంది. ఇందులో భాగంగా ఆమె క్రయోథెరపీ చేయించుకుంటోంది. ఈ నేపథ్యంలో క్రయోథెరపీ అంటే ఏమిటో... కొన్ని వివరాలు తెలుసుకుందాం. క్రయోథెరపీ అనేది అత్యంత చల్లటి ఉష్ణోగ్రతలో చేసే ఒక చికిత్స. గడ్డకట్టించేంత ఉష్ణోగ్రతలో పేషెంట్లకు చికిత్స చేస్తారు. రోగులు క్రయోజనిక్ టబ్ లో కొన్ని నిమిషాల పాటు ఉండాల్సి ఉంటుంది. దీని వల్ల మయోసైటిస్ వల్ల వచ్చిన కండరాల నొప్పి, వాపు వంటి సమస్యలు తగ్గుతాయి. మయోసైటిస్ కు ఇది మంచి థెరపీ అని వైద్య నిపుణులు చెపుతారు. అనారోగ్యపూరిత మైన కణజాలాన్ని ఈ థెరపీ నాశనం చేస్తుంది. పలు క్యాన్సర్ల చికిత్సలకు కూడా ఈ థెరపీని నిర్వహిస్తుంటారు. బోన్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, లివర్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, ప్రారంభ దశలో ఉన్న స్కిన్ క్యాన్సర్ తదితర చికిత్సలకు ఈ థెరపీని చేస్తారు. కొంచె నొప్పిగా ఉన్నా ఈ థెరపీ మంచి ఫలితాలను ఇస్తుందని చెపుతారు. అత్యంత చల్లదనం వల్ల అనారోగ్య కణజాలం నశిస్తుంది. చర్మం వెలుపల ఉన్న టిష్యూలతో పాటు, శరీరంలోని టిష్యూలను కూడా ఈ థెరపీ ద్వారా ట్రీట్ చేయవచ్చు. ఈ చికిత్సలో అత్యంత చల్లదనాన్ని సృష్టించేందుకు లిక్విడ్ నైట్రోజన్, ఆర్గాన్ గ్యాస్ లను వాడతారు. లెవెల్స్ ని బట్టి మైనస్ 85 నుంచి మైనస్ 140 డిగ్రీల సెల్సియస్ వద్ద చికిత్స కొనసాగుతుంది. పేషెంట్ కండిషన్ ను బట్టి లోకల్ అనస్తీషియా లేదా జనరల్ అనస్తీషియాను ఇస్తారు.






# ఊరూ ఉండదు.. నీ ఉనికీ ఉండదంటున్న మాస్ మహారాజా'

తెలంగాణ వీణ , సినిమా : మాస్ మహారాజా రవితేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్న కొత్త సినిమా 'ఈగల్' టీజర్ తాజాగా విడుదలైంది. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ తో అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచిన సినిమా బృందం ఇప్పుడు టీజర్ తో గూస్ బంప్స్ తెప్పిస్తోంది. టీజర్ చూస్తుంటే రవితేజ ఖాతాలో మరో హిట్ ఖాయమని అనిపిస్తోంది. బాంబు పేలిన తర్వాతి దృశ్యాలతో, రవితేజ వాయిస్ ఓవర్ తో టీజర్ మొదలవుతుంది.'కొండలో ఉన్న లావాను కిందకు పిలవకు.. ఊరు ఉండదు, నీ ఉనికీ ఉండదు' అంటూ రవితేజ పవర్ ఫుల్ డైలాగ్ వినిపిస్తుంది. రవితేజ గురించి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్న అనుపమ పరమేశ్వరన్.. అతడు ఎక్కడుంటాడని అడగగా, అడవిలో ఉంటాడని అవసరాల శ్రీనివాస్ జవాబిస్తాడు. అడవిలో ఉంటాడు.. నీడై తిరుగుతుంటాడు.. కనిపించడు కానీ వ్యాపించి ఉంటాడని చెప్పడం సస్పెన్స్ ను రేకెత్తిస్తోంది.నవదీప్ చెప్పిన డైలాగ్స్ కూడా ఆకట్టుకుంటున్నాయి. ఇది విధ్వంసమే.. తర్వాత చూడబోయేది విశ్వరూపమే అంటూ నవదీప్ చెబుతున్నాడు. వెలుతురు వెళ్లే ప్రతిచోటికీ ఆయన బుల్లెట్ వెళుతుందనే డైలాగ్ అభిమానులకు పూనకం తెప్పించేలా ఉంది. బీజీఎం అదిరిపోయింది. ఇక ఈ టీజర్ లో రవితేజ లుంగీ కట్టి, చేతిలో తుపాకీతో మరింత మాస్ గా కనిపించారు. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్ హీరోయిన్లుగా, మధుబాల, నవదీప్, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. సంక్రాంతి కానుకగా ఈ సినిమాను రిలీజ్ చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే షూటింగ్ పార్ట్ పూర్తయిన ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రస్తుతం జరుగుతున్నట్లు తెలుస్తోంది.

# వరల్డ్ కప్ లోనే బంగ్లాదేశ్ × శ్రీలంక

ఐసీసీ వన్డే వరల్డ్ కప్ లో ఇప్పటికే రెండు సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. టీమిండియా, దక్షిణాఫ్రికా సెమీస్ చేరాయి. ఇక మిగిలింది రెండు బెర్తులు... ఈ రెండు బెర్తుల కోసం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్ జట్లు రేసులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో, టోర్నీలో నేడు ఎలాంటి ప్రాధాన్యం లేని మ్యాచ్ జరుగుతోంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచిన బంగ్లాదేశ్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిందన్న నివేదికల నేపథ్యంలో, ఈ మ్యాచ్ జరగడంపై అనిశ్చితి నెలకొంది. అయితే, మ్యాచ్ జరిపేందుకే ఐసీసీ మొగ్గు చూపినట్టు తెలుస్తోంది.




# ఆఫ్ఘన్ క్యాంప్ లో సచిన్ సందడి

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ మైదానంలోనే కాదు, వెలుపల కూడా తన వ్యక్తిత్వంతో ఆకట్టుకుంటాడని తెలిసిందే. వివాద రహితుడిగా పేరుగాంచిన సచిన్ ను ఇతర దేశాల క్రికెటర్లు కూడా ఎంతో అభిమానిస్తారు. తాజాగా, సచిన్ ఆఫ్ఘనిస్థాన్ జట్టును కలిశాడు. ప్రస్తుతం ఆఫ్ఘనిస్థాన్ జట్టు ముంబయిలోనే ఉంది. ఆఫ్ఘన్ జట్టు రేపు (నవంబరు 7) ఆస్ట్రేలియాతో ఆడనుంది. ఆఫ్ఘన్ ఆటగాళ్లు ఈ మ్యాచ్ కోసం ముంబయిలో ప్రాక్టీసు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆఫ్ఘన్ శిబిరాన్ని సచిన్ సందర్శించాడు. ఆఫ్ఘన్ ఆటగాళ్లతో కలిసి ఉత్సాహంగా ముచ్చటించాడు. వారిని పేరుపేరునా పలకరించి ఉత్తేజం నింపాడు. అంతేకాదు, ఆఫ్ఘనిస్థాన్ జట్టు కోచ్ జోనాథన్ ట్రాట్, సలహాదారు అజయ్ జడేజాలతోనూ సచిన్ ఉల్లాసంగా మాట్లాడుతూ కనిపించాడు. వరల్డ్ కప్ టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్ 7 మ్యాచ్ లు ఆడి 4 విజయాలు సాధించింది. సెమీస్ అవకాశాలు ఊరిస్తుండడంతో ఆ జట్టు ఉత్సాహంగా ఉంది. అయితే, రేపు ఆసీస్ తో, ఈ నెల 10న దక్షిణాఫ్రికాతో ఆడాల్సి ఉండడం ఆ జట్టుకు ప్రతికూలం కానుంది. ఎందుకంటే, ఆసీస్, దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్లను కంగు తినిపించడం ఏమంత సులువు కాదు.




# దక్షిణాఫ్రికా × ఇండియా మ్యాచ్‌లో ఫీల్డర్ ఆఫ్ ది మ్యాచ్ ఇతడే!

దక్షిణాఫ్రికాపై విజయం ఓవైపు.. కోహ్లీ వన్డే సెంచరీల రికార్డు మరోవైపు.. వెరసి నిన్న భారతీయ క్రికెట్ అభిమానుల ఆనందానికి అంతేలేకుండా పోయింది. అయితే, అద్భుతంగా ఫీల్డింగ్ చేసిన టీం సభ్యుడికి మ్యాచ్ అనంతరం ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ఇచ్చే ఫీడ్ బ్యాక్, ఫీల్డర్ ఆఫ్ ది మ్యాచ్ మెడల్ గురించి కూడా అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తారు. డ్రెస్సింగ్ రూంలో కనిపించే ఈ సన్నివేశం నిత్యం వైరల్ అవుతుంటుంది. ఈసారి ఈ మెడల్ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు దక్కింది. మైదానంలో తన చురుకైన ఫీల్డింగ్‌తో ప్రత్యర్థి పరుగులకు బ్రేకులు వేసిందుకు ఈ మారు ఫీల్డింగ్ మెడల్ రోహిత్‌ను వరించింది. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ టీం సభ్యులు కమిట్మెంట్‌తో ఫీల్డింగ్ చేశారని కితాబునిచ్చాడు. మన బలం టీం సభ్యులేనని వ్యాఖ్యానించాడు. సూర్యకుమార్ కూడా అద్భుతంగా ఫీల్డింగ్ చేశాడని చెప్పాడు. ఈసారి వినూత్నంగా ఓ కెమెరా ద్వారా విజేతను ఎంపిక చేశారు. టీం ముందుకు వచ్చిన కెమెరా కాసేపూ అటూఇటూ తిరిగి చివరకు రోహిత్ శర్మను మెడల్‌కు ఎంపిక చేసింది. మెడల్ పొందడం అంటే కేవలం క్యాచ్‌లు పట్టడం, రన్నౌట్ చేయడం కాదని, ఆటపై ఆ క్రీడాకారుడు చూపిన ప్రభావానికి చిహ్నమని టి.దిలీప్ వ్యాఖ్యానించాడు. ఇక, దిలీప్ ఇచ్చే ఈ మెడల్ కోసం టీం సభ్యులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తారు.



# కోహ్లీ రికార్డు సెంచరీని తేలిగ్గా తీసేసిన మెండీస్

వన్డే మ్యాచ్ లలో 49 వ సెంచరీ పూర్తి చేసి విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సెంచరీతో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ రికార్డును కోహ్లీ సమం చేశారు. అది కూడా తాను అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఆడిన ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలోనే కావడం విశేషం. దీంతో కోహ్లీపై ప్రశంసల జల్లు కురుస్తుండగా శ్రీలంక కెప్టెన్ కౌశల్ మెండీస్ మాత్రం భిన్నంగా స్పందించారు. సోమవారం మధ్యాహ్నం బంగ్లాదేశ్ జట్టుతో శ్రీలంక తలపడనుంది. ఈ క్రమంలో శ్రీలంక కెప్టెన్ ఉదయం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కోహ్లీ 49వ సెంచరీపై ఎలా స్పందిస్తారని ఓ విలేకరి మెండీస్ ను ప్రశ్నించారు. ఈ ప్రశ్నతో మెండీస్ కొంత కన్ఫ్యూజ్ కు గురయ్యాడు. ఆ తర్వాత నవ్వేస్తూ అయితే నాకేంటనే రీతిలో స్పందించాడు. కోహ్లీ సెంచరీ చేస్తే తానెందుకు ఆయనను అభినందించాలంటూ ఎదురు ప్రశ్నించాడు. కాగా, ఢిల్లీలో వాయు కాలుష్యం కారణంగా శ్రీలంక, బంగ్లాదేశ్ మ్యాచ్ నిర్వహణపై అనిశ్చితి నెలకొంది. ఆటగాళ్ల ఆరోగ్యంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాలుష్యం ఎక్కువగా ఉండడంతో ఇరు జట్లు ప్రాక్టీస్ సెషన్ ను రద్దు చేసుకున్నాయి. శ్రీలంక జట్టు శనివారం మొత్తం ఇండోర్స్ కే పరిమితం కాగా బంగ్లాదేశ్ ఆటగాళ్లు మాత్రం మాస్క్ లు ధరించి ఫిరోజ్ షా కోట్లా మైదానంలో ప్రాక్టీస్ చేశారు.





# తెలంగాణ పాలిటిక్స్ 2023



## బీఎల్ఆర్ కి పలు సంఘాల సంపూర్ణ మద్దతు



తెలంగాణ వీణ , ఉప్పల్: ఉప్పల్ డివిజన్ లోని సాయిబాబా కాలని, విజయపురి కాలనీల నుండి నూర్ బాషా దూదేకుల B.C.B. ముస్లీం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఉప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్యతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు .
ఈ నేపథ్యంలో కేసీఆర్ దయవల్ల మాకు సంక్షేమ పథకాలన్నీ అందుతున్నాయంటూ, కేసీఆర్ మేలు ఎన్నటికీ మర్చిపోలేమని, మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని, కాంగ్రెస్, బిజెపి నాయకులు ఇచ్చే అమలుకాని హామీలు నమ్మే పరిస్థితిలో తాము లేమంటూనే, నిత్యం పేద ప్రజలకు అండగా ఉండి, ఆపదలో వచ్చినవారిని అన్నివిధాలుగా ఆదుకుంటూ, మీకు నేనున్నాను అంటూ భరోసా ఇచ్చే బలమైన నాయకుడు బండారి లక్ష్మారెడ్డి గారి కారు గుర్తుకు ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గంలో అత్యంత భారీ మెజారిటీతో గెలిపిస్తాం అంటూ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన రెండు సంఘాలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, తన దృష్టికి తీసుకువచ్చిన కాలనీలోని చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి హామీనిచ్చారు. అర్హులైన వారందరికీ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలన్ని అందేలా కృషి చేస్తానని మాటిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలవాలంటే బిఆర్ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటు వేసి, కేసీఆర్ ని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన రిజర్వేషన్ పేరుతో ప్రజలను మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వం

**నల్లమల్ల గిరిజనుల మనోభావాలను దెబ్బతీసిన గువ్వల**
**డిసిసి అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ**
**తెలంగాణ వీణ నాగర్ కర్నూల్**

తెలంగాణ వీణ, అచ్చంపేట: గిరిజన ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్ల అంశాన్ని మూలకు పడేసి వారి మనోభావాలను దెబ్బతీసిందని నాగర్ కర్నూల్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ఆరోపించారు .సోమవారం అచ్చంపేటలో నిర్వహించిన గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వంశీకృష్ణ పాల్గొని ప్రసంగించారు నల్లమల్ల ప్రాంత ప్రజల కు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ వారిపైనే దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీలో ఎన్నో ఏళ్లుగా పొడుగు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనుల మోసం చేసి వారి పార్టీ కార్యకర్తలకు పట్టాలు ఇచ్చారని ఆరోపించాడు. ఏజెన్సీ ప్రాంతంలో జి.వో. నెం. 3 అమలుకు నోచుకోగా ఏజెన్సీ లోని గిరిజన ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని గిరిజన ఉద్యోగులు తనకు గోడును వెలిబుచ్చినట్లు వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట జడ్పిటిసి మంత్రి నాయక్ నేతలు రాములు నాయక్ ,భీముడు నాయక్, సంతోష్ నాయక్, శక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం

**తెలంగాణ వీణ నాగర్ కర్నూల్**



అచ్చంపేట: రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోందని.. దానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు గిరివర్ధన్ గౌడ్ అన్నారు. సోమవారం అచ్చంపేటలో నిర్వహించిన ఓబీసీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోందని.. దానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు లక్షల వరకు ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే.. ఏడు సంవత్సరాల్లో కేవలం 30 వేల ఉద్యోగాలను మాత్రమే ప్రభుత్వం భర్తీ చేసిందని విమర్శించారు. నిధులు, నియామకాల కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని తెచ్చుకుంటే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి వాటిని తుంగలో తొక్కిందన్నారు. అచ్చంపేట శాసనసభ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని మరిచిన బీఆర్ఎస్ పాలనను బొంద పెట్టాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓబీసీలు అందరూ అధికార బీఆర్ఎస్ ను ఓడించాలని పిలుపునిచ్చారు.

## అచ్చంపేటలో బోణి

**— బీఎస్పీ అభ్యర్థి నాగార్జున నామినేషన్ దాఖలు**

తెలంగాణ వీణ నాగర్ కర్నూల్ అచ్చంపేట: శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు కౌంట్‌డౌన్ మొదలు కాగా అచ్చంపేటలో సోమవారం ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. ఈనెల 3 నుండి నామినేషన్ల పర్వం మొదలైన విషయం తెలిసిందే. పార్టీల అభ్యర్థులు ముహూర్తం చూసుకుని నామినేషన్లు దాఖలు చేస్తుండగా సోమవారం బీఎస్పీ అభ్యర్థి మోత్కూరి నాగార్జున అచ్చంపేటలో మొట్టమొదటి నామినేషన్ దాఖలు చేశారు. ఈనెల 10వరకు నామినేషన్ల దాఖలు చేయడానికి గడువు ఉంది. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను రిటర్నింగ్ ఆఫీసర్ తీసుకుంటున్నారు.



# ఈ ప్రభుత్వ పాలనల దోసుకునుడు తప్ప ప్రజలకు ఎం చేసింది

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రష్ యాదవ్**

తెలంగాణ వీణ,శామీర్‌పేట: దళితులను నమ్మించి గొంతుకోస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రష్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో భాగంగా మూడు చింతలపల్లి మండలంలోని ఉద్దేమర్రి, ఉషార్పల్లి, కేశ్వపూర్, అద్రాస్ పల్లి గ్రామాల్లో ఆదివారం ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలను నమ్మించి గొంతు కోస్తుందని ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఉసెలేదన్నారు. ఎన్నికల కోసమే బీసీలకు బీసీ బంధు ఎరవేస్తున్నారని ఆరోపించారు. ఎలాచెప్పుకుంటూ పోతే ఈ యాడాది సరిపోదాన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ ప్రజలకు మంచిచేయాలనీ ఆరు గ్యారంటీ తీసుకు వచ్చిందన్నారు. ప్రజలను మోసం చేసే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు తో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, వై ఎస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ వైద్యనాథ్, మేడబోయిన నగేష్, మాజీ సర్పంచ్ లు యాదగిరి, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహేందర్ యాదవ్, నర్సింగ్ రావు, ఆనంద్, కిసరి నర్సింలు, మహేష్, బన్నీ, భూపాల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# నవంబర్ 30న కేసీఆర్ సినిమా బ్లాక్‌బస్టరే



తెలంగాణ వీణ , హైదరాబాద్ : నవంబర్ 30న కేసీఆర్ సినిమా బ్లాక్ బస్టర్ కొట్టబోతోందని, సెంచరీ కొట్టడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.మన తెలంగాణ స్టోరీకి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం మన నాయకుడు, మన ముఖ్యమంత్రి కేసీఆర్. ఇది బ్లాక్ బస్టర్. అవతల కాంగ్రెస్ సినిమాకు.. కన్నడ ప్రొడ్యూసర్, ఢిల్లీ డైరెక్టర్, గుజరాత్ యాక్టర్. సినిమా అట్టర్ ప్లాప్ డిజాస్టర్. ఇది బ్లాక్ బస్టర్, అది డిజాస్టర్. రేపు తెలంగాణను ఎవరూ నడపాలనేది మోదీ, రాహుల్ కాదు డిసైడ్ చేయాల్సింది.. తెలంగాణ గల్లీ డిసైడ్ చేయాలి. ఢిల్లీ కాదు. మళ్లా ఢిల్లీకి మన జుట్టు ఇస్తే ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి దిగుతడు. ఏదో మాట్లాడి ఆగం చేస్తరు. వేములవాడలో పోటీ చేస్తున్నది లక్ష్మీనరసింహారావు కాదు.. కేసీఆర్ అనుకోవాలి. మీరు అవతలి పార్టీకి ఓటేస్తే.. అది పోయేది ఢిల్లీకి, గుజరాత్‌కు.. ఆ తర్వాత అన్యాయం జరిగేది మనకు. వేములవాడకు ఇండస్ట్రీలు తేవాలి అన్నారు. మంచి మెజార్టీతో గెలిపించండి. మీ నియోజకవర్గాన్ని నేను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాను. మీకు ఇద్దరు ఎమ్మెల్యేలు అనుకోని ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలి. మెజార్టీ విషయంలో సిరిసిల్లతో పోటీ పడాలని కేటీఆర్ సూచించారు.

# సీఎం కేసీఆర్.. ఇవాళ నాలుగు సభల్లో సీఎం ప్రసంగం



తెలంగాణ వీణ , హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్ దేవరకద్రకు బయలుదేరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ దేవరక్రద తోపాటు నారాయణపేట, మక్తల్, గద్వాల్ నియోజకవర్గాల్లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం ప్రసంగించనున్నారు. వాస్తవానికి ఇప్పటికే దేవరకద్ర ప్రజా ఆశీర్వాద సభ ముగియాల్సి ఉండగా.. తన హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం కారణంగా ఆలస్యమైంది.ఇవాళ ఉదయం సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి హెలిక్యాప్టర్‌లో బయలుదేరారు. అయితే హెలిక్యాప్టర్ బయలుదేరిన కాసేపటికే దానిలో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలెట్ గుర్తించాడు. వెంటనే ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోనే దాన్ని సేఫ్ ల్యాండింగ్ చేశారు.హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం కారణంగా ఆలస్యం కావడంతో ఇవాళ సీఎం తన పర్యటనను రద్దు చేసుకుంటారని అందరూ భావించారు. కానీ, సీఎం పర్యటనను కొనసాగించేందుకే మొగ్గు చూపారు. దాంతో సివిల్ ఏవియేషన్ అధికారులు ప్రత్యామ్నాయంగా మరో హెలిక్యాప్టర్‌ను సిద్ధం చేశారు. దాంతో సీఎం దేవరకద్ర సభకు బయలుదేరారు.

## తండ్రిని కాటికి పంపిన పురంధేశ్వరికి పార్టీలు మారడం ఒక లెక్కా



తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరికి వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కౌంటరిచ్చారు. పురంధేశ్వరి ఎఫెక్ట్‌తో చంద్రబాబు కూడా జైలుకు వెళ్లడంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో పడ్డారంటూ ఎద్దేవా చేశారు. అలాగే, ఎన్టీఆ ర్ ను వెన్నుపోటు పొడిచిన కుట్రలో చంద్ర బాబు కు కత్తి అందించింది పురంధేశ్వరి, ఆమె భర్త వెంకటేశ్వర రావులే అని అన్నారు. కాగా, ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా..'చూడుచిన్నమ్మా..పున్నమ్మా.. పురందేశ్వరి! మీ పాదస్పర్శతో కాంగ్రెస్ పార్టీ పాతాళం లోకి పోయింది. రాజకీయ, నైతిక విలువలంటూ ఏమి లేని మీరు కాం గ్రెస్ పార్టీని వదిలేసి.. అంతే నిస్సిగ్గుగా బీజే పీలో చేరారు. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల ఇంచార్జ్‌గా అట్టర్ ఫ్లాప్ కావడంతో అక్కడా మిమ్మల్ని తీసేసారు. దీంతో కష్టపడి పిత్రార్జితంగా మీకు వాటా వున్న టీడీపీనైనా బతికించుకుందామని బాబు కాళ్ళు పట్టుకునే ప్రయ త్నం చేస్తే.. మీ ఎఫెక్టో చంద్రబాబు కూడా జైలుకు వెళ్ళడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పాపం! రెచ్చగొడు తున్న కులపెద్దల చేతిలో ఇరుక్కుని మీరు వ్యక్తం చేస్తున్న ఫ్రస్ట్రేషన్ కాలమే సమాధానం చెబుతుంది.

## బీఆర్ఎస్ హామీలను నమ్మొద్దు

తెలంగాణ వీణ , హైదరాబాద్ : బీఆర్ఎస్ హామీలు నమ్మి మోసపోవద్దని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నర్సాపూర్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దుర్తి ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు అధికారంలో ఉన్నా.. ఇచ్చిన హామీలు అమలు చేయని కేసీఆర్.. కొత్త హామీలతో ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని, పేదల కోసం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు పక్కాగా జరుగుతాయని అన్నారు. ప్రజలంతా ఈ ఎన్నికల్లో తనకు అండగా ఉండి గెలిపించాలన్నారు. ప్రచారంలో సుహాసిని రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేశం, కిష్టగౌడ్, నర్సింలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తెలంగాణ వీణ,శామీర్‌పేట: తుంకుంట మునిసిపల్ దేవరయంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల 16 వ సంవత్సరం ఆత్మీయ సమ్మేళన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తమ 16 సంవత్సరాల తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విజయ్ కుమార్,నర్సింగరావు,ఆనంద్ రావు,రాజ్యలక్ష్మి,శ్రీలత,ప్రసన్న, మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూరి నరేందర్ ముదిరాజ్ కు మద్దతు



తెలంగాణ వీణ , జనరల్ : రాజేంద్రనగర్ కాన్స్టెన్సీ శివరాంపల్లి విలేజ్ చెందిన కాంగ్రెస్ నాయకులు పిట్టల శివ ముదిరాజ్ మరియు కస్తూరి రాములు ఆధ్వర్యంలో నిన్న కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ కు మద్దతుగా , అంబాయమ్మ తల్లి ఆలయం నుండి అన్ని కాలనీలు పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 పథకాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ కాలనీవాసులందరికీ వివరించారు అలాగే నరేందర్ ముదిరాజ్ చేసిన అభివృద్ధి పనుల గురించి కాలనీవాసులకి వివరించారు... ఈ పాదయాత్రలో జి సతీష్ చంద్రశేఖర్ ప్రవీణ్ యాదవ్ మహేష్ యాదవ్ వినయ్ ముదిరాజ్ మధుసూదన్ విన్ను అర్జున్ యాదవ్ ప్రశాంత్ సాయి కుమార్ రాఘవేందర్ మణికాంత్ రెడ్డి మాణిక్యం సోను మరియు యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాలొని కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## హోం మంత్రి మహమూద్ అలీ వాహనం తనిఖీ

తెలంగాణ వీణ , హైదరాబాద్ : హోం మంత్రి మహమూద్ అలీ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లాలో ప్రచారానికి వెళ్తున్న హోం మంత్రి మహమూద్ అలీ, ఎంపీ బీబీ పాటిల్ వాహనాలను ఆదివారం మనోహరాబాద్ మండలం కాళ్లకల్ శివారులోని చెక్ పోస్ట్ వద్ద పోలీసులు చెక్ చేసి చేశారు.కష్టాలు తీరాలంటే గెలిపించండి

